POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
27
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

06 జులై 2017, 11 షవ్వాల్ 1438 హి.ఖ, 06 వఫా 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

అల్లాహ్ ప్రీతి కొరకు తన మనస్సుతో పోరాడు వాడు అదృష్టవంతుడు. కాని తన మనోవాంచల కోసం దేవునితో పోరాడువాడు, అతని ఆదేశాలకు భిన్నముగా నడుచుకొను వాడు దురదృష్టవంతుడు.

ఏ వ్యక్తి అయినను పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన 700ల ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమును ఉల్లఘించినను అతడు స్వయముగా తన హస్తముల ద్వారా తనపై మోక్షము ద్వారమును మూసుకున్న వాడగును. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపుతున్నది.

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అల్లాహ్ ప్రీతి కొరకు తన మనస్సుతో పోరాడు వాడు అదృష్టవంతుడు. కాని తన మనోవాంచల కోసం దేవునితో పోరాడువాడు, అతని ఆదేశాలకు భిన్నముగా నడుచుకొను వాడు దురదృష్టవంతుడు. తన మనోవాంచల కోసం అల్లాహ్ ఆదేశాలను ఉల్లఘించువాడు దేవుని ప్రీతి పరిదిలోకి ఎన్నడు ప్రవేశించలేడు. అందుకే పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఏ ఒక్క బింధువు, ఏ ఒక్క చిహ్నము నిన్ను బంధింపజేయుటకు సాక్ష్యమివ్వకుండా తగు జాగ్రతను తీసుకొనుము. ఎందుకనగా ఒక అణువు పాపము కూడ శిక్షింపజేయవచ్చును. సమయం తక్కువగా యున్నది. వయస్సుకు నిర్ధిష్టత లేదు. సమయం ఆసన్నమవుచున్నది. కావున వడివడిగా అడుగులు వేయుము. నీవు సమర్పించుకోదలచిన దానిని పదే పదే పరీక్షించుకొనుము. ఏమియు తప్పిపోకుండా తగు జాగ్రతలు తీసుకొనుము. అంతేగాకా వాటిని రాజమందిరంలో సమర్పించుటకు అర్హత లేనివిగా, వ్యర్థమైనవిగా, కుళ్ళిపోయిన పదార్థముల వలే మారకుండా చూసుకొనుము.

......అందుకే మీరు వివేకంతో ఉండుము. దేవుని బోధనలను, పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు భిన్నముగా ఒక్క అడుగు కూడ ముందుకు వేయకుము. నేను మీకు సత్యమును బోధిస్తున్నాను. ఏ వ్యక్తి అయినను పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన 700ల ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమును ఉల్లఘించినను అతడు స్వయముగా తన హస్తముల ద్వారా తనపై మోక్షము ద్వారమును మూసుకున్న వాడగును. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపుతున్నది. ఇతర మార్గములన్నియు వాటి ప్రతి చాయలు మాత్రమే. అందుకే మీరు పవిత్ర ఖుర్ఆన్‌ను అవగాహణ చేసుకుంటూ పారయణం చేయుము. దానిని అమితముగా ప్రేమించుము, ఎంతగా అనగా మీరు ఇతరులను ప్రేమించనంతగా ప్రేమించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా నాతో ఇలా తెలుపెను: "**అల్ ఖైరు కుల్లుహు ఫిల్ ఖుర్ఆన్**" అనగా అన్నిరకాల శుభములు పవిత్ర ఖుర్ఆన్‌లోనే గలవు. ఇదే సత్యము. ఆ గ్రంథమును కాదని మరొక గ్రంథమునకు ప్రాధాన్యతనిచ్చు వారిపై విచారము. ఎందుకనగా మీ విజయాలన్నింటికి, మీ మోక్ష మార్గలన్నింటికి మూలాధారము పవిత్ర ఖుర్ఆన్. పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడని ఏ ధార్మిక అవసరమంటూ బాహ్యాముగా లేదు. ప్రళయ దినమున మీ విశ్వాసమును ఆమోదించూ, తిరస్కరించు మాధ్యమము పవిత్ర ఖుర్ఆన్. నేడు ఆకాశం క్రింద పవిత్ర ఖుర్ఆన్ కాకుండా మరే గ్రంథము సజీవముగా లేదు. అది మీకు ప్రత్యక్షముగా మార్గదర్శనమును చూపును. పవిత్ర ఖుర్ఆన్ వంటి గ్రంథమును అవతరింపజేసి అల్లాహ్ తాలా మీపై చాలా పెద్ద ఉపకారం చేసినాడు. నేను మీకు సత్యమును తెల్పుచున్నాను. ఒకవేళ మీపై అవతరించిన ఆ గ్రంథము క్రైస్తవులపై అవతరించినచో వారు ఏనాడు నాశనమయ్యేవారు కాదు. యూదులకు బైబిల్‌కు బదులుగా మీకు అందించిన సన్మార్గామును, బహుమానములను అందించినచో వారిలో గల కొన్ని వర్గాల వారు ప్రళయ దినమును తిరస్కరించేవారు కాదు. కావున మీకు అనుగ్రహింపబడిన ఈ బహుమానమును గౌరవించండి. ఇది ఎంతో విలువైన బహుమానం. ఇదొక అమూల్యమైన సంపధ. ఒకవేళ ఈ పవిత్ర ఖుర్ఆన్ అవతరించనిచో ఈ ప్రపంచము కుళ్లిన మృతదేహంను పోలి యుండేది. పవిత్ర ఖుర్ఆన్ వైభవం ముందు ఇతర నిర్దేశాలన్నియు వృదాయే.

.......... పవిత్ర ఖుర్ఆన్ మానవున్ని ఒక వారములోనే పరిశుద్ధున్ని చేయును. పతణ లక్ష్యము కేవలం నామమాత్రము కానిచో, పవిత్ర ఖుర్ఆన్ మిమ్ములను ప్రవక్తల వలే తీర్చిదిద్దును, మీరు దాని నుండి పరుగెత్తనిచో. ఇతర గ్రంథములు కాకుండా కేవలం పవిత్ర ఖుర్ఆన్ ఒక్కటే తనను పఠించు వారికి తన ఆరంభములోనే నీవు మా పూర్వీకులకు చూపిన విధముగా మాకు నీ అనుగ్రహములను పొందు సన్మార్గములను చూపుమను దుఆను నేర్పించి నమ్మకంను కల్గించినది. పూర్వీకులనగా ప్రవక్తలు, సందేశహరులు, సత్యవంతులు, దైవ ఉనికికి సాక్ష్యమిచ్చువారు, సంస్కర్తలు మొ॥ వారు. కావున మీరు ధైర్యమును ప్రదర్శించుము. పవిత్ర ఖుర్ఆన్ ఆహ్వానంను తిరస్కరించుకుము. అది మీ పూర్వీకులకు అనుగ్రహించిన అనుగ్రహములను మీకు కూడ అనుగ్రహించదలచినది.

...... దైవవాణి, సువార్తవాణి, సంభాషణలు, సంబోధనల నుండి మిమ్ము అల్లాహ్ తాలా ఎన్నడు దూరం చేయడు. అతడు మీ పూర్వీకులకు అనుగ్రహించిన బహుమానము లన్నింటిని మీకు కూడ తప్పక అనుగ్రహించును. కాని ఏ వ్యక్తి అయితే దేవునికి అసత్యమును అంటగట్టుచూ వాస్తవానికి అతనిపై దైవవాణి అవతరించకున్నను తనపై అవతరించినదని, లేదా అతనితో దైవ సంభాషణల, సంబోధనల పరంపర కొనసాగకున్నను కొనసాగుచున్నదని ప్రకటణ చేసుకున్నచో, నేను దేవుని మరియు దేవదూతల సాక్ష్యముగా తెలుపుచున్నాను అతడు నాశనమగును. ఎందుకనగా అతడు తన సృష్టికర్తకే అసత్యమును అంటగట్టెను. మోసపూరితముగా వ్యవహరించెను. అత్యశ, పేరాశను వ్యక్త పర్చెను. నీ స్థితిని గూర్చి బయపడుము. అసత్య కథనములను వల్లించువారు, అసత్య సంభాషణల, సంబోధనల గూర్చి ప్రచారం చేయువారిపై దేవుని శాపం. ఒక విధముగా దేవుడు లేడని వారు భ్రాంతిస్తున్నారు. కాని దేవుని పిడికిలి వారిని గట్టిగా పట్టుకొనును. వారి దురదృష్ట దినములు వారిని వెంటాడుచున్నవి. అందుకే మీరు స్వచ్ఛతలో, సన్మార్గములో, నిష్టతలో, దైవాభిమానంలో ప్రగతి చెందుము. జీవితం ఉన్నత వరకు వీటినే మీ దిన చర్యగా భావించుకొనుము. ఆ తరువాత దేవుడు మీలో ఎవరికి తన సంభాషణల, సంబోధనల అదృష్టంను అనుగ్రహించదలచునో వారికి తప్పక అనుగ్రహించును. వీటిని గూర్చి మీలో ఎలాంటి ఆకాంక్ష ఉండరాదు. అలా కానిచో మనో వాంచల వలన షైతాన్ పరంపర కొనసాగును. ఫలితముగా అనేకులు నాశనమగుదురు. కావున మీరు ఆరాధనలలో, సేవలలో నిమగ్నం కమ్ము, దేవుని ఆదేశాలన్నింటిని ఆచరించవలెనను ఆలోచనయే మీ ఆకాంక్ష కావలెను. మోక్షము కొరకు నమ్మకంలో వృద్ధి చెందుము కాని, దైవవాణి కొరకు కాకూడదు.

**(కిస్తియే నూహ్, రుహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 25-28)**

## 123 వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యదినా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ **123 వ జల్సా సాలాన ఖాదియాన్** కొరకు **29,30,31 డిసెంబర్ 2017 (శుక్ర, శని, ఆది వారాలు**) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమయిన సమావేశములో పాల్గొనుటకు ప్రయత్నించవలెను, మనందరికి అల్లాహ్ ఈ ధర్మ సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించుగాక ! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్ధనలు చేయుము, జజాకుముల్లాహ్ తాలా వ అహ్సనల్ జజా.

**(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ , ఖాదియాన్)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడునని అల్లాహ్ తఆలా ముస్లిములతో వాగ్దానము చేసినట్లు ఈ సూక్తి ద్వారా స్పష్టమగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము మేరకు ముస్లిముల కర్మల, విశ్వాస స్థితి వలన కొంత కాలము వరకు ఈ బహుమానము వెనక్కి తీసుకోబడును. కాని అల్లాహ్ తాలా వెంటనే మరొక వాగ్దానము ఇట్లు చేసెను. పటిష్ఠ విశ్వాసం గలవారిలో, సత్కార్యములు చేయువారిలో, అల్లాహ్ తాలా యొక్క ఈ చివరి సంపూర్ణమైన ధర్మమును అనుసరించు వారిలో ఈ వరంపరను మరల ప్రారంభించెదనని ఆ పరంపర ప్రవక్తృత్వ విధానములో ప్రపంచములో మరల ఖిలాఫత్ ఏర్పడును, కొనసాగును.

ఒకవేళ కేవలం 30 సంవత్సరముల వరకు ఖిలాఫత్ ఉండ దలచినచో ఆ తరువాత అంతము కావలసి యున్నచో, ఇంత చిన్న కాలమే ఇస్లాం కోసం దేవుడు నిశ్చయించుకున్నచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరో 30 సంవత్సరముల జీవితం ఇచ్చి ఉండవచ్చును కాదా?, 93 సంవత్సరముల జీవితం ఏదో అసాధ్యమైన జీవితం కాదు. అలాంటప్పుడు మరి ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి యున్నది?.

ప్రజలు విద్య. వివేకమును పోగొట్టుకొన్నప్పుడు, మనసు పరిపూర్ణము చెందే, మానవ ఆత్మలు విద్యా, ఆచరణపరంగా ఉన్నత స్థితికి చేరే ధార్మిక వివేకవంతమైన బోధనలు అంతరించిపోయినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తను పంపెను. ప్రజలు మార్గభ్రష్టులైనప్పుడు అనగా, ప్రజలు దేవున్ని, దేవుడు సూచించిన సన్మార్గము నుండి చాలా దూరమైనప్పుడు, అలాంటి సమయంలో అల్లాహ్ తాలా నిరక్షరాస్యులైన తన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆత్మలను పరిశుద్ధ పరచెను. గ్రంధములోని విద్య, వివేకముతో వారిని పూరించెను. అనగా, చిహ్నాలను, అద్భుతాలను చూపించి వారిలో అల్లాహ్ పట్ల ఒక గట్టి నమ్మకంను కల్గించు స్థాయి వరకు చేర్చేను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ వల్లనే మాకు మనశ్శాంతి కలుగుచున్నదని కూడ వారు వ్రాసిరి. భయ పెట్టుటకు వ్యతిరేకులు చేసిన చర్యలలో కూడ అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శుభములతో, ఖిలాఫత్‌తో ముడిపడియున్నందున వారికి మనశ్శాంతి కలిగించేది.

ఈ తాత్కలిక ఆటంకములు ఏర్పడినను చివరికి ఇస్లాం యొక్క విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి తరువాత వారు స్థాపించిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే సాధ్యమని తెలుస్తుంది. వ్యతిరేకులు ఎంత వరకు తమ శక్తులను ఖర్చు చేసినను, వారి భాగ్యంలో అపజయమే మిగిలి యున్నది. మనలో ప్రతి ఒక్కరి విశ్వాసం పటిష్టము చెందుటకు, నిరంతరము సత్కార్యములు కొనసాగించు అవకాశమును అల్లాహ్ తాలా కల్పించు గాకా!. తమ ఆరాధనల శ్రేణిని కూడ ఉన్నత స్థాయిలను అధిరోహించుటకు అవకాశమును కల్పించు గాకా! ఫలితముగా మనము కూడ ఆ అభివృద్ధిలో భాగస్వాములమై పోవుదుము గాకా!

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 26 మే 2017 (05 హజ్రత్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అనువాదము: అనగా మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. (అన్నూర్:56)

ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడునని అల్లాహ్ తఆలా ముస్లిములతో వాగ్దానము చేసినట్లు ఈ సూక్తి ద్వారా స్పష్టమగుచున్నది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము మేరకు ముస్లిముల కర్మల, విశ్వాస స్థితి వలన కొంత కాలము వరకు ఈ బహుమానము వెనక్కి తీసుకోబడును. కాని అల్లాహ్ తాలా వెంటనే మరొక వాగ్దానము ఇట్లు చేసెను. పటిష్ఠ విశ్వాసం గలవారిలో, సత్కార్యములు చేయువారిలో, అల్లాహ్ తాలా యొక్క ఈ చివరి సంపూర్ణమైన ధర్మమును అనుసరించు వారిలో ఈ పరంపరను మరల ప్రారంభించెదనని ఆ పరంపర ప్రవక్తృత్వ విధానములో ప్రపంచములో మరల ఖిలాఫత్ ఏర్పడును, కొనసాగును.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి6, పుట 256, హదీస్ 18596)

ముసల్మానుల ధార్మిక పండితుల తప్పుడు దృక్కోణాల వలన, పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల ఆంతర్యమును సరిగా అర్థం చేసుకోకపోవడం వలన, కేవలం నామ మాత్రపు విశ్లేషణలు, వివరణల వలన ఖిలాఫత్ వ్యవస్థ ఎలా ఏర్పడునను విషయమును ముస్లిములలో అధికులు అర్థము చేసుకోలేకపోయారు. అందుకే ముస్లింలో అత్యధికులు గల ఒక వర్గం ఎలాంటి ఖిలాఫత్ అవసరం లేదని, ఎవరు ఏ వర్గములో యున్నారో ఆ వర్గ సాంప్రదాయాలను పాటించినచో అదియే సరిపోవునని అభిప్రాయమును వ్యాపింప జేయుచున్నారు. ఎందుకనగా నేడు ప్రపంచం నందు గల ముస్లింల స్థితిగతులు, మరియు ప్రపంచములో ఇస్లాం ఏ విధముగా అపఖ్యాతికి గురి అగుచున్నదో క్షుణ్ణంగా పరిశీలించినచో ఉన్న చోటనే ఉన్నచో సరిపోవునని ప్రతి ఒక్కరు భావిస్తున్నారు.

ఒక మస్జిద్ యొక్క ఇమాం గారు, అతడు ఒక వ్యవస్థను కూడ నడుపుచున్నారు, చూడడానికి అతడు ధార్మిక విజ్ఞానంను కల్గి యున్నాడు, ఈ పశ్చిమ దేశాలలోనే ఉంటున్నాడు, అహ్మదీయులమైన మనతో వారి సంప్రదింపులు కూడ మంచిగానే యున్నాయి. వారు అహ్మదీయులను ఇంతవరకు దూషించలేదు, అతడు స్వయముగా నాతో ఇట్లనిరి: ఒకరి ధర్మమును దూషించకుము, నీ ధర్మమును వదలివేయకుము అని మా పూర్వికులు తెలిపిన ధర్మ వ్యవస్థలో ఒకడిగా ఉన్నాను. ఇలాంటి ఆలోచనలు కల్గినవారు, అది కూడ ఉలమాలుగా గుర్తింపు తెచ్చుకున్నవారు, తమను అనుసరించే వారికి మీరు ఐక్యతను చేకూర్చు ఎలాంటి ఖిలాఫత్ వ్యవస్థను అనుసరించ వలసిన అవసరం లేదని తెల్పినచో వారి ఇట్టి చర్యలు ముస్లిం సమాజ శ్రేయస్సు, ముస్లింలు ఒకే తాటిపై ఏకమవడం కన్న వారి దృష్టిలో వారి స్వార్థం, వారి వర్గ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత నిస్తున్నారని బహిర్గతమవుచున్నది.

కావున పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకోకపోవడం వలన మరియు ఆఁ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశాలను అధ్యాయణం చేయకపోవడం వలన చివరికి ఇలాంటి పరిస్థితియే ఏర్పడుతుంది. ముస్లింల మరియు ముస్లిం పండితుల ఈ అవగాహన రాహిత్యము, మూర్ఖత్వమును ప్రస్తావించుచు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

“ وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ సూక్తి విశాలతను కొందరు వ్యక్తులు నిరాకరించుచు **మిన్‌కుమ్** అనగా అనుచరులు మాత్రమే, ఖిలాఫతె రాషిదహ్ వారి కాలములోనే అంతమైనది, అనంతరం ప్రళయ దినము వరకు ఇస్లాంలో ఖిలాఫత్ ఏర్పడనే ఏర్పడదని అంటారు. అనగా ఒక స్వప్నము, భావరూపంలో ఆ ఖిలాఫత్ కాలము 30 సం॥ల వరకు మాత్రమై యుండెను. అనంతరం ఇస్లాం ఒక నిరంతర శనికి గురైనది. నవూజుబిల్లాహ్. కాని నేను వారిని ప్రశ్నించునదేమనగా, వారు హ|జ్రత్ మూసా (అ) గూర్చి వారి ధర్మశాస్త్రము మరియు వారి ఖిలాఫత్ శుభములు ఎలాంటి ఆటంకములు లేకుండా 1400 సంవత్సరాల వరకు కొనసాగినవనే సిద్ధాంతమును మదిలో ఉంచుకొని, ప్రవక్తలందరిలో శ్రేష్ఠుడు, ప్రవక్తలందరిలో ఉత్తముడు అని పేరుగావించబడి, వారి ధర్మశాసనము ప్రళయ కాలం వరకు కొనసాగునని తెలుపబడినా కూడ వారి శుభములు కేవలం వారి అనుచర వర్గం వరకే పరిమితమై పోయాయని, వారి శుభములు వారి ఆధ్యాత్మిక ఖలీఫాల ద్వారా చాలా కాలంవరకు కొనసాగకూడదని అల్లాహ్ కోరుకున్నాడని ప్రకటించడం ఒక సహృదయం గల వ్యక్తికి ఇది సమంజసమేనా?. ఇలాంటి విషయాలను వినడంతో మా శరీరము కంపించును. అయినా కూడ విచారకర అంశం ఏమిటనగా ఇంత క్రూరముగా, ఇన్ని ఎత్తుగడలతో ఇలా కించపర్చు పదాలను తమ నోటి వెంట ఉచ్చరించువారు కూడ దురదృష్టవశాత్తు ముసల్మానులే అనబడుచున్నారు. అనగా ఇస్లాం శుభములు ముందుకు కొనసాగకుండా చాలా కాలం క్రితమే అవి అంతరించి పోయాయని వారు భావిస్తున్నారని అర్థం. ”

(షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 330)

మరొక చోట వారు (అ) ఇట్లు తెల్పిరి: ఒకవేళ కేవలం 30 సంవత్సరముల వరకు ఖిలాఫత్ ఉండ దలచినచో ఆ తరువాత అంతము కావలసి యున్నచో, ఇంత చిన్న కాలమే ఇస్లాం కోసం దేవుడు నిశ్చయించుకున్నచో ఆఁహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరో 30 సంవత్సరముల జీవితం ఇచ్చి ఉండవచ్చును కాదా?, 93 సంవత్సరముల జీవితం ఏదో అసాధ్యమైన జీవితం కాదు. అలాంటప్పుడు మరి ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏమి యున్నది?.

(షహాదతుల్ ఖుర్ఆన్, రుహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 354)

అనగా ఇలాంటి నిరాధారమైన ఆలోచనలు కల్గిన వారు కూడ ఉంటారు. వీరిని ఉద్దేశించే హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధమైన వివరణలను ఇచ్చిరి:

“కాని కొందరు తమ ప్రాపంచిక ప్రభుత్వముల ఆధారముగా తమ ఖిలాఫత్‌ను ఏర్పాటు చేయదలచిన వారు కూడ ఉన్నారు. తమ శక్తితో ఖిలాఫత్ ఏర్పడునని వారు భావించుచున్నారు. విశ్వాసము, సత్కర్మలతో ఈ వాగ్దానము ముడిపడి యున్నది, అల్లాహ్ తఆలా నిజమైన ఆరాధకులుగా మారే వారితో వాగ్దానము చేయబడెనను అల్లాహ్ తఆలా యొక్క ఈ విస్పష్ట సందేశమును వీరు అర్థము చేసుకోవడం లేదు. సామాన్య ముస్లిముల ఈ తప్పుడు అభిప్రాయము వలన ఇస్లాం వ్యతిరేక శక్తులు కూడ ఇస్లాం ప్రపంచమును బలహీనపరచుటకు ఇటువంటి సంస్థలను స్థాపించుటలో తమ పాత్రను పోషిస్తూ, సహాయమందించసాగిరి. ఖిలాఫత్ మాటున తమను తాము క్రమబద్ధీకరించు కొన్నవారు కొంత కాలము వరకు ప్రాపంచిక లాభములు పొంది ఆ తరువాత కాలంలో తమ ప్రాపంచిక యజమానుల సహాయము లభించనందున లేదా వారి ఉద్దేశములు పూర్తి కానందున అంతమైరి.

ఇప్పుడు ప్రారంభమైన ఖిలాఫత్ వ్యవస్థకు ఇస్లామీయ ప్రపంచములో గల వాస్తవికత ఏమిటి? దాని వలన మీ ఖిలాఫత్‌కు ఎలాంటి నష్టమైన వాటిల్లునా?అని మూడు సం॥ల క్రితం ఐర్లాండ్‌లో ఒక విలేఖరి నన్ను ప్రశ్నించెను. అతనికి నేనిట్లు సమాధానమిత్తిని. అది ఖిలాఫత్ కాదు. గతములో పనిచేయుచున్న సంస్థల వలె ఇది కూడ ఉగ్రవాదుల ఒక సంస్థ. ఇతర ఉగ్రవాద సంస్థలు అంతము అగుచున్నట్లే తుదకు ఇది కూడ అంతమగును. ప్రాపంచిక యజమానులు వీరితో సంతృప్తి చెందినంత వరకు వీరు పని చేయుదురు. వారు తమ సహాయము నిలిపిన తరువాత క్రమేణా వీరు బలహీన పడుదురు. వారు ధర్మమునకు ఎలాంటి పటిష్టతను చేకూర్చలేరు. వారు ఎలాంటి శాంతిని నెలకొల్పలేరు. వారు ఇస్లాం ప్రపంచములో గల శాంతి భద్రతలకు విఘాతం కల్పించడంను ప్రపంచము మొత్తము వీక్షించినది. ఇస్లాం ప్రపంచమును బలహీన పర్చుటకు ఇస్లాం వ్యతిరేక శక్తుల ఒక అజెండాను వారు ఆచరించారు. ఇందులో ముస్లిం ప్రభుత్వముల నాయకులు కూడ యున్నారు. వారు తమ పదవులను రక్షించుకొనుటకు పౌరులను హతమార్చారు. నేటికి కూడ వారు శాంతి స్థాపనకు బదులు స్వయాన ముస్లిముల భయస్థితికే కారణమైనారు. ముస్లిమేతర వ్యక్తుల శాంతిని కూడ వీరే నాశనం చేయుచున్నారు. ఇందుకు కారణములు ఏమైనా కావచ్చును. కాని అమాయకుల హత్య, వినాశనమును సృష్టించుటలో ఒక ముస్లిం పాత్ర యున్నదని తెలుసుకొని ఒక నిజమైన ముస్లిం హృదయము బాదపడును, ఆందోళన చెందును.

కొన్ని రోజుల క్రితం ఇక్కడ ఇంగ్లాండ్‌లోని మాన్చెస్టర్‌లో ఒక సంఘటన జరిగినది. అనవసరంగా 22,23 మందిని హతమార్చారు. వీరిలో అమాయకులు కూడ యుండిరి. ఇదెంతో క్రూరమైన పని. ఎట్టి పరిస్థితిలోను దీనిని ఇస్లాం బోధనతో జోడించలేరు. ఇటువంటి క్రూరమైన సంఘటనలను చూచి మేము కలత చెందుతాము. ఈ మృతులను అల్లాహ్ తఆలా కరుణించుగాక! వారి బంధుమిత్రులకు సహనము కలిగించుగాక! ఇస్లాం పేరున, ఖిలాఫత్ మాటున ఇటువంటి చర్యలకు పాల్పడుచున్న ఆ క్రూరులను శిక్షించుగాక!

ప్రపంచములోని ముస్లిం దేశములలో జరుగుచున్న రక్తపాతము, హింస, క్రూరత్వమునకు కారణము ధర్మమును విడిచి, అల్లాహ్ తఆలా ఆదేశమును నమ్మకపోవడమే. ఇస్లాం బోధనకు విరుద్ధముగా జరుగచున్న ఈ పనులు, ఇస్లాం పేరున సంభవించుచున్న ఈ దౌర్జన్యము, ముస్లిం ప్రభుత్వములు ప్రభుత్వేతర సహాయముతో బాంబులు విసిరి ముస్లిములను అమానుషంగా హత్యచేయుచున్న ఈ సంఘటనలన్నింటి బాధను అహ్మదీయులమైన మనము అందరి కంటే ఎక్కువ అనుభవించగలము. ఎందుకనగా మేము ఇస్లాం బోధనను గుర్తించాము, ఇస్లాం ప్రేమానురాగము, శాంతి బోధనను గుర్తించాము. ఖిలాఫత్ ద్వారా భయస్థితి శాంతిలో మారిన దృశ్యములను తిలకించాము. అందరి కన్న అధికముగా ఈ విషయములో మేము ఎక్కువగా కలత చెందగలము. నేటి కాలంలో పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అవగాహన చేసుకొంటూ, ఆఁ హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములను అర్థం చేసుకొంటూ, శాంతి, సామరస్యముల స్థాపన అంశమును చివరి కాలపు ఖలీఫాలతో అనుసంధానం చేస్తు అర్థం చేసుకునేది కేవలం మన అహ్మదీయులు మాత్రమే.

ప్రాపంచిక శక్తితో లేదా ప్రాపంచిక కుయుక్తులతో లేదా నామమాత్రపు విద్వాంసులు గుమికూడి తీర్మాణములు చేయడంతో ఖిలాఫత్ లభించదు. కొన్ని సం॥ల క్రితం ముస్లిములు గుమికూడి తమకు ఒక ఖలీఫాను ఎన్నుకోవాలని ప్రయత్నించారు. ఇలా ఖిలాఫత్ ఏర్పడదు.

భయమును శాంతి రూపంలో మార్చే ఖిలాఫత్‌యే అల్లాహ్ తఆలా ప్రీతిని ఆశిస్తూ ధార్మిక పటిష్టతకు ఆధారముగా నిలుస్తుంది. దాని స్థాపన అల్లాహ్ మరియు అతని ప్రవక్త సూచించిన పద్ధతిలో ఏర్పడు ఖిలాఫత్ మార్గమునే జరుగును. దీని గురించి అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. وَاٰخَرِيْنَ مِنْهُمْ لَمَّا يَلْحَقُوْا بِهِمْ వీరిలో నుండే ఇతరుల వైపు అవతరించబడును, వారు వీరితో ఇప్పటి వరకు కలవలేదు. ఈ సూక్తి అవతరించినప్పుడు ఒక అనుచరుడు ఆఁహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఓ రసూలుల్లాహ్! అనుచరులతో కలువకున్నను అనుచరుల స్థాయికి చేరిన వీరెవరు ? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి సమాధానం ఇవ్వకుండిరి. అందుకు ఆ అనుచరుడు ఆ ప్రశ్ననే మూడు పర్యములు ప్రశ్నించగా అప్పుడు హ|జ్రత్ సల్మాన్ ఫార్సీ (రజి) భుజముపై ఆఁహ|జ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం హస్తము వాల్చి విశ్వాసము అంతమై ఆకాశమునకు చేరినను వీరిలో నుండి కొందరు దానిని తిరిగి తీసుకొత్తురని సమాధానమిచ్చిరి.

(సహీ బుఖారి, కితాబు తఫ్సీరుల్ ఖుర్ఆన్, బాబ్ వ ఆఖరీనా మిన్ హుం లమ్మ యల్‌హకూ బిహిం హదీస్ 4897)

**ఆఖరీన్** స్థాయి గురించి ఒక చోట ఆఁహ|జ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఇట్లనిరి. నా సమాజము ఎంతో శుభకరమైనది. దీని ఆరంభ కాలము గొప్పదా? చివరి కాలము గొప్పదా?అనేది తెలియదు. ( కన్జులుల్ ఆమాల్, సంపుటి 6, పుట 71, భాగం 12 హదీస్ 34446) చివరి కాలము గొప్పదను శుభవార్త కూడ ఆఁ హ|జ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం ఇచ్చారు.

నేటి కాలంలో ప్రజలు ఈ ఉలమాలు, చక్రవర్తుల వెనుక నడవడం వలన పూర్వీకుల శుభములను పొందుటకు తగిన అర్హతను సాధించగలరా?. అలా ఎన్నడు కాదు. వీరందరు ప్రపంచీకులు. ఈ శుభములు కేవలం విశ్వాసంను మరల

ప్రపంచములో స్థాపించు వారిని అనుసరించుట వలన సాధ్యమగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లం నిజమైన దాసుని ద్వారా ఏర్పడిన వ్యవస్థ తప్ప మరెవరు నేడు ప్రపంచములో విశ్వాసమును ఏర్పరచుటకు ప్రయత్నిస్తున్నారు? శాంతి, ప్రేమానురాగాలతో ప్రపంచములో ఇస్లాం సందేశమును వ్యాపింప జేయుచున్నారు?. విశ్వాసములను ప్రపంచములో స్థాపించుటకు కృషి చేయుచున్నారు?. అవిశ్వాసము మరియు అశాంతి నెలకొన్న ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ఒక్కటే శాంతి స్థాపనకు కృషి చేయునది, కృషి చేస్తున్నది. అనేక సంఘటనలు నాతో మరియు ఇతరులతో జరుగుతునే ఉంటాయి. శాంతి సదస్సులు నిర్వహించబడుతాయి, జల్సాలు నిర్వహించడం జరుగుతుంది. మన జల్సాలలో కూడ వారు పాల్గొంటారు. మనము వారికి మన సందేశమును, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను గూర్చి వారికి తెల్పినప్పుడు వారు ముస్లిమేతరులైనను, క్రైస్తవులైనను, నాస్తికులైనను మీరు ఇచ్చునదే అసలైన సందేశమని, ఈ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలనే ప్రపంచములో వ్యాపింప జేయాలని, మీరు ఈ ఇస్లాం వ్యాపింప జేయుచున్నచో ఎవరికి ఎలాంటి అభ్యంతము ఉండదని వారు తమ అభిప్రాయాలను తెలియ జేస్తుంటారు. మనము చేయవలసిన పని ఇదే. ధర్మ నవీకరణ, విశ్వాసమును స్థాపించుటకు ఈ కాలములో ఖలీఫాలలో ఉత్తములైన మసీహ్ మౌవూద్, మహ్దీ మౌహూద్ పక్షమున చేరవలెను.

ఆఖరీన్‌ను ఆరంభీకులతో కలుపుట గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లు తెల్పిరి. "ఈ సూక్తి భావమేమనగా ప్రజలు విద్య, వివేకమును పోగొట్టుకొన్నప్పుడు, మనసు పరిపూర్ణము చెందే, మానవ ఆత్మలు విద్యా, ఆచరణపరంగా ఉన్నత స్థితికి చేరే ధార్మిక వివేకవంతమైన బోధనలు అంతరించిపోయినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తను పంపెను. ప్రజలు మార్గభ్రష్టులైనప్పుడు అనగా, ప్రజలు దేవున్ని, దేవుడు సూచించిన సన్మార్గాము నుండి చాలా దూరమైనప్పుడు, అలాంటి సమయంలో అల్లాహ్ తాలా నిరక్షరాస్యులైన తన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆత్మలను పరిశుద్ధ పరచెను. గ్రంధములోని విద్య, వివేకముతో వారిని పూరించెను. అనగా, చిహ్నాలను, అద్భుతాలను చూపించి వారిలో అల్లాహ్ పట్ల ఒక గట్టి నమ్మకంను కల్గించు స్థాయి వరకు చేర్చెను. అల్లాహ్ తఆలాను గుర్తించే కాంతితో వారి హృదయములను కాంతివంతము చేసెను. మరల ఇట్లనెను. చివరి కాలములో వచ్చే మరో పక్షము గలదు. వారు కూడ మొదట అంధకారము, మార్గభ్రష్టములో పడియుందురు. విద్య, వివేకము, నమ్మకముతో దూరమైయుందురు. అప్పుడు అల్లాహ్ తఆలా వారిని కూడ అనుచరుల వలె మార్చివేయును. అనగా అనుచరులు దర్శించినది వారికి కూడ చూపబడును. తుదకు వారి విశ్వసనీయత, నమ్మకము అనుచరుల విశ్వసనీయత, నమ్మకము వలె మారును."

(అయ్యామే సులహ్, రుహానీ ఖజాయిన్, సంపుటి 14, పుట 304)

ఇలా వారు (అ) వారి అనుచరులలో నమ్మకము, విశ్వాసమును పుట్టించిరి. అంతేగాకా వారు తమ విశ్వాసంలో, నమ్మకంలో పరిపూర్ణులగుటకు త్యాగములు కూడ చేసిరి. నలువైపుల వ్యాపించిన అంధాకారము నుండి బయటపడిరి. ప్రపంచములో అంధాకారము వ్యాపించి పోయినది, ప్రజలు ఇస్లాంను మరచిపోవుచుండిరి. అప్పుడు ఇస్లాం పునర్ వైభవమును వారు అలైహిస్సలాం ప్రారంభించిరి. మసీహ్ మౌవూద్ వద్దకు వచ్చి అనుచరులు ధార్మిక కాంతిని పొందిరి. విభిన్న సంకేతములను తిలకించిరి. అంధకారము నుండి బయటపడి కాంతులను చూచున్నవారు నేడు కూడ అనేకులు గలరు. వారు సంకేతములను చూచి అహ్మదియ్యా సంఘములో చేరుచున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమను అనుసరించే వారిని గూర్చి ఈ విధముగా తెల్పిరి: " అనుచర వర్గీయులు పొందినట్లు వీరు కూడ దేవుని సంకేతములు, నిదర్శనముల నుండి తేజస్సును, నమ్మకమును పొందెదరు. అంతేగాకా వారు అనుచర వర్గీయులు ఎదుర్కొనట్లుగా దేవుని మార్గంలో ప్రజల హేళనను, అవమానంను, రకరకాల దూషణలను, మనసు గాయపడు విధమైన పదజాలమును, బందువుల వెలివేయడంను కూడ ఎదుర్కొనుచున్నారు."

(అయ్యామే సులాహ్, రుహాని ఖజాయిన్, సంపుటి 14, పుట 306)

ఇలాంటి సంఘటనలు కేవలం వారి కాలంలోనే జరుగలేదు. లేదా కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించిన భారతదేశం మరియు పాకిస్తాన్ వంటి దేశాలలోనే సంభవించడం లేదు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి దాసుడిగా ప్రపంచమునంతయు ఒకే సమాజంగా తీర్చిదిద్దుటకు, వారిని దైవ భక్తులుగా మార్చుటకు వచ్చినందున ప్రపంచములోని ఇతర దేశాలలో కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించు వారు ఈ విధమైన కష్ట నష్టాలను ఎదుర్కొనుచున్నారు, కాని వారు ఎంతో సహనం, ఓర్పుతో పటిష్టమైన విశ్వాసంతో ముందుకు వెళ్ళుచూ అన్ని రకాల బాధలను వారు భరిస్తున్నారు.

ఈ క్రమములోనే మనము నేడు అల్ జజీరాకు చెందిన అహ్మదీయులను ఉదాహరణగా చెప్పుకోవచ్చును. ఇదెంతో పాత జమాఅత్ కాదు. కాని మసీహ్ మౌవూద్‌ను విశ్వసించి ఆఖరీన్‌లో చేరి, ఖిలాఫత్ విధేయతలో ఉన్నందున వారి విశ్వాసములు ఉన్నత శిఖరాలకు చేరినవి. ఒక ఖైదీ ఉత్తరము నాకు నిన్ననే అందినది. అక్కడి ఖైదీల విశ్వాసము, నమ్మకమును మనము ఈ ఉత్తరముతో అంచనా వేయవచ్చును. వారిట్లు వ్రాసిరి. నిజమైన ఇస్లాం వరముతో మమ్ములను సత్కరించినందుకు మేము అల్లాహ్ తఆలాకు లక్షలాది కృతజ్ఞతలు తెలుపుచున్నాము. అతడు మా హృదయములను జీవింపజేసెను. ధృఢమైన నిదర్శముగా చేసెను. అతని ప్రీతి కొరకు పరస్పరం ప్రేమించువారిగా చేసెను. వర్తమాన ఖలీఫా హస్తమున ఏకము చేసెను. నన్నుద్దేశించి ఇట్లు వ్రాసిరి. ఓ నా యజమాని! దైవమార్గములో బంధించబడిన తరువాత దేశ నలుమూలల నుండి అహ్మదీ సోదరులు వచ్చి భేటీ అగుచున్నారు. అల్లాహ్ తఆలా ప్రత్యేక సహాయము వలన అనందపడచున్నారు. ఈ బంధించడం వలన అల్లాహ్ తఆలా అనేక బహుమానములు కలుగుచున్నవి. ఇందుకు కూడ అనందపడుచున్నారు. సత్యపు విజయము కొరకు పనిని కొనసాగించాలని అందరు పట్టుబట్టుచున్నారు. ఎన్ని కష్టములు ఎదురైనా మేము సత్యమును వ్యాపింపజేయుటకు మా కార్యమును కొనసాగిస్తాము. అల్లాహ్ తఆలాతో సహాయము యాచింతుము, దుఆలు కూడ చేయుదుము. ఈ ఆపదలో మీ దుఆలు ఆమోదింపబడిన దృశ్యములను కూడ మేము మా కనులతో చూచినాము. అవి మమ్ము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన దాసుని పట్ల గల విశ్వాసం, నమ్మకంలో వృద్ధి చెందుటకు దోహద పడుచున్నవి. అల్లాహ్ తఆలా కరుణలు అల్‌జీరియా అహ్మదీయులపై అవతరించుచున్నవి.

కొన్ని రోజుల క్రితం అక్కడి కొందరు ఖైదీలు విడుదల కూడ అయినారు. మిగతా ఖైదీలు కూడ విడుదలగుటకు అల్లాహ్ తఆలా ఏర్పాట్లు చేయుగాక! మరో ఖైదీ ఇట్లు వ్రాసెను. అల్లాహ్ తఆలా ప్రత్యేక కారణతో ఈ పని చేసెనని బంధీగా యుండగా నమ్మకము కలిగినది. అనగా మమ్ములను బంధించబడెను లేదా శిక్షలు పడినవి లేదా వాజ్యములు మోపబడినవి. తన వైభవములను చూపుటకు అల్లాహ్ తఆలా ఇలా ప్రత్యేక ఏర్పాటు చేసెను. స్వాతంత్ర్యము, సంతోష కాలములో మాకు లభించుచున్న విజయముల వలన మేము అల్లాహ్ తఆలా ముఖమును చూచినాము, అతని మార్గములు తెలుసుకున్నామని భావించుచుంటిమి. గతములో చాలా తక్కువ చూచితిమి, కాని నేడు అతని నిజమైన వైభవములను చూచితిమని ఇప్పుడు తెలుసుకున్నాము. బందీ కావడం వలన నేను ఏ మాత్రం బాధ పడలేదు, కాని నేను కలత చెందు విషయము ఏదైన ఉన్నచో అది కేవలం అల్లాహ్ తాలా మరియు అతని హక్కులను చెల్లించలేదనే కలత ఒక్కటే నన్ను బాధించేది. బంధీ కాలంలో నేను ఎన్నో స్వప్నాలను చూసాను, వాటి వలన నాకు ఎంతో మనశ్శాంతి కల్గినది. నన్నుద్దేశించి ఇట్లు వ్రాసిరి. స్వప్నములలో మీతో భేటి అయినాము. మీ దుఆలు మా నమ్మకము, విశ్వాసమును పెంచేవి. బంధీ కాలములో ఉపశమనం కలిగించేవి. మీ, జమాఅత్ విధేయుల దుఆల ఫలితమే మా విడుదల. అదే విధముగా నా శ్రీమతి కోసం దుఆ చేయగలరని నేను మిమ్ము వేడుకొనుచున్నాను.

ప్రొ|| ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

ఆమే ఎంతో సహనంతో , దు:ఖమును భరిస్తూ జీవితం గడుపుతూ వచ్చినది. నేను ఖైదిగా ఉన్న రోజులలో నా కుటుంబసభ్యులు నన్ను వదిలి వేశారు, (బహుశా వారు అహ్మదీయులు కాకపోవచ్చును. అందుకే వారు వారిని వదిలివేశారు.) గొడవ ఉధృక్తము కావడంతో ఆమే సోదురులు కూడ ఆమేను వదిలి వేయడం జరిగినది. కాని స్వచ్ఛమైన ఆ అహ్మదీయురాలు తన ప్రేమతో వారి లోటును తీర్చినది. ఈ విధముగా వారికి ఒక కుటుంబము ఏర్పడినది. తమ వారు వదిలి వేయడం వలన జమాఅత్ వారిని తమ అక్కున చేర్చుకొని ఒక కుటుంబాన్ని ఇచ్చినది. పురుషులు , స్త్రీలు తమ తమ శక్తి సామర్థ్యములను మించి త్యాగాలు చేయుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు అనగా, అనుచర వర్గం అవమానాలను భరించినది, కష్టాలను ఎదుర్కొన్నది, అదే విధముగా తమ వారిని గూర్చి తెల్పుచు మరల వారిట్లు అనిరి: వీరు కూడ అనుచర వర్గీయుల వలే అవమానాలకు గురి అయినారు, కష్టాలను ఎదుర్కొనుచున్నారు. కాని అల్లాహ్ తాలా కృప వలన అల్ జజాయిర్‌లో గల ఈ నూతనమైన చిన్న జమాఅత్‌కు చెందిన సభ్యులు అక్కడి నేటి క్లిష్టమైన పరిస్థితులను, సమస్యలను ఎంతో ధైర్యముతో ఎదుర్కొనుచున్నారు. వారి విశ్వాస పటిష్టత వారి నుండి వచ్చిన ఈ రెండు లేఖల ద్వారా మనకు క్షుణ్ణముగా తెలుస్తున్నది. వారు మరల ఇలా కూడ తెల్పిరి: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా పునాది వేసిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా వారికి మనశ్శాంతి చేకూరుతుంది. వారిని భయభ్రాంతులకు గురి చేయుటకు వ్యతిరేకులు కార్యకలపాలు చేపట్టినను, వారు ఖిలాఫత్‌తో ముడిపడి యున్నందున అల్లాహ్ తాలా ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా వారిలో మనో ధైర్యమును నింపుచున్నాడు. అల్లాహ్ తాలా అహ్మదీయులలో మనో ధైర్యమును నింపు కొన్ని వేల సంఖ్యలో సంఘటనలు మన ముందు కలవు. వ్యక్తిగతంగా, జమాఅత్ పరంగా కూడ మానవులపై కొన్ని సార్లు పరీక్షా సమయం వస్తుంది. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా వారిలో మనశ్శాంతిని నింపును. ఇది కేవలం ఒక పరిమిత కాలానికి, పరిమిత ప్రాంతానికి మాత్రమే కేటాయించబడలేదు. ఇందుకు తగిన ఎన్నో ఉదాహరణలను నేను మీ ముందు ప్రవేశ పెట్టాను. ఎవరితోను దీనిని ముడివేయలేదు. విశ్వాసం కల్గియున్న వారితో, సత్కార్యములు కొనసాగించు వారితో మీ భయాందోళనలను శాంతియుతముగా మార్చేదనని అల్లాహ్ తాలా వాగ్దానము చేసి యున్నాడు. అదే విధముగా అల్లాహ్ తాలా పదే పదే నా ఆరాధన హక్కులను చెల్లించుమని కూడ విశ్వాసులకు నొక్కిచెప్పడం జరిగినది. ఈ హక్కులను చెల్లించునప్పుడు భయాందోళన ఒక సమయం కూడ వచ్చును. అప్పుడు ఆ భయాందోళనలు అవి వ్యక్తి గతముగానైనను, జమాఅత్ పరముగా నైనను వారు అల్లాహ్‌తో, ఖిలాఫత్ వ్యవస్థతో అనుసంధానమై ఉండడం వలన వారి భయాంధోళన పరిస్థితులు శాంతి యుత వాతవరణంలోకి మార్చబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థ వల్లనే మాకు మనశ్శాంతి కలుగుచున్నదని కూడ వారు వ్రాసిరి. భయ పెట్టుటకు వ్యతిరేకులు చేసిన చర్యలలో కూడ అల్లాహ్ తఆలా తన ప్రత్యేక శుభములతో, ఖిలాఫత్‌తో ముడిపడియున్నందున వారికి మనశ్శాంతి కలిగించేది.

అల్ జజాయిర్‌కు చెందిన ఈ అహ్మదీయులలో ఒక్కరు లేదా ఇద్దరు తప్ప మరెవరు వర్తమాన ఖలీఫాను చూడలేదు. కాని విశ్వాసంలో పటిష్టముగా ఉండడం వలన అల్లాహ్ తాలా ఏ విధముగానైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో వారి సామీప్యలలో మనశాంతిని నెలకొల్పెనో అదే విధముగా వారిలో కూడ మనశాంతిని నెలకొల్పుచున్నాడు. లేదా ఒకవేళ మనము జమాఅత్ అహ్మదియ్య చరిత్రను చూసినచో మనకు మెదటి ఖలీఫా కాలంలో మనశాంతి దక్కడంను చూసాము, అదే విధముగా రెండవ ఖలీఫా కాలంలో అతి క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినను అల్లాహ్ తాలా మనశాంతిని చేకూర్చినాడు. మూడవ ఖలాఫా కాలంలో పాకిస్తాన్‌లో ప్రభుత్వం అహ్మదీయుల చేతికి చిప్పను అందించి భిక్షాటణ చేయిస్తానని ప్రతిజ్ఞ పూనిన సమయంలో కూడ అల్లాహ్ తాలా అహ్మదీయులకు అనంత సంపధను అందించడం జరిగినది. నాలుగవ ఖలీఫా కాలంలో కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో సిరి సంపదలను అందించెను, నేడు కూడ అల్లాహ్ తాలా అహ్మదీయులందరికి మనశాంతిని, మనో ధైర్యమును చేకూర్చుతున్నాడు.

ఇది కేవలం అక్కడి వారి కోసమే కాదు. ఇది విశ్వాసం గల ప్రతి అహ్మదీయుని కోసం, అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల విశ్వాసం గలవారితో, ఖిలాఫత్‌తో అనుసంధానమైన వారి కొరకు అల్లాహ్ తాలా కొనసాగించి యున్నాడు. ఇదంతయు ఎందుకు జరుగుచున్నదనగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన వాగ్దానము ప్రకారము అనగా నీ తరువాత రెండవ శక్తి ద్వారా అనగా ఖిలాపత్ వ్యవస్థ ద్వారా నీ అవతరణ లక్ష్యమును పూర్తి చేస్తానని, మరియు ఇస్లాంకు మరల పూర్వ వైభవమును, విజయము చేకూర్చుతానని చేసిన వాగ్దానము ప్రకారం వారిని విశ్వసించిన వారికి మనశాంతిని చేకూర్చుతున్నాడు. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అల్ వసియ్యత్ సంచికలో తాను ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోవుటను మరియు ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా జమాఅత్ ప్రగతిని కొనసాగుననే విషయమును తెల్పుచూ వారు ఇట్లు వ్రాసిరి: “ ఓ చిరంజీవులారా! వ్యతిరేకుల రెండు సంతోషములను విచ్ఛిన్నం చేయుటకు రెండు సాంప్రదాయములను ప్రదర్శించుట ఆది నుండి అల్లాహ్ తఆలా సాంప్రదాయము. ఇప్పుడు తన ప్రాచీన సాంప్రదాయమును వీడుట అసాధ్యము. నేను మీ ముందు చెప్పిన ఈ విషయము వలన మీరు బాధపడకుము. మీ హృదయములు బాధపడకూడదు. ఎందుకనగా ద్వితీయ సాంప్రదాయమును చూచుట మీ కొరకు అనివార్యము. దాని రాక మీ కొరకు శ్రేయస్కరం. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్ళనంత వరకు ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీకోసం పంపును. అది శాశ్వతముగా మీతోనే ఉండును. అల్లాహ్ తఆలా బరాహీనె అహ్మదియ్యలో వాగ్దానము చేసిన విధముగా అది సదా మీతో యుండును. ఆ వాగ్దానము నా గురించి కాదు మీ గురించి గలదు. నీ అనుచరులతో కూడిన ఈ జమాఅత్‌నకు ఇతరులపై ప్రళయ దినము వరకు నేను విజయము నొసంగెదను. కావున మీపై నా ఎడబాటు సమయం వచ్చును. ఆ తరువాత శాశ్వతముగా మీతోనే ఉండు ఆ వాగ్దాన దినము కూడ వచ్చును. మన దైవం వాగ్దానాలను సత్యము చేసిచూపు, కనికరమును ప్రదర్శించూ, స్వచ్ఛమైన దైవం. అతడు తాను చేసిన వాగ్దానం ప్రకారం అన్నింటిని బహిర్గతము చేసి చూపును. ఇవి ప్రపంచము యొక్క చివరి రోజులు, అందుకే చాలా కష్టాలు వచ్చును. అవి అవతరించుటకు సిద్ధముగా ఉన్నాయి. అల్లాహ్ తాలా ముందుగా తెల్పిన విషయాలన్నింటిని బహిర్గతము చేసి చూపనంత వరకు ఈ ప్రపంచము స్థిరముగానే యుండును. నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తిగా అవతరించాను. అంతేగాకా నేను దేవుని ఒక శక్తివంతమైన

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

నిదర్శనాన్ని, నా తరువాత మరికొన్ని శక్తులు అవతరించును అవి రెండవ శక్తికి నిదర్శనముగా నిలుచును. కావున దేవుని రెండవ శక్తివంతమైన నిదర్శనము బహిర్గతమవుటకు మీరందరు ఏకమై దుఆలు చేయడం ప్రారంభించుము. ప్రతి దేశములోని, ప్రతి జమాఅత్‌లోని నీతిమంతులందరు ఏకమై రెండవ శక్తి ఆకాశం నుండి అవతరించుటకు దుఆ చేయగలరు. మీ దైవం సర్వ శక్తిమంతుడని దీని ద్వారా నిరూపించబడును. మీ మరణంను సమీపంగా నున్నదని భావించుము. ఆ సమయం ఎప్పుడు ఆసన్నమగునో మీకు ఆ విషయం తెలియదు.”

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 305-306)

కావున కష్టములు కూడ వచ్చును, ఆపదలు కూడ సంభవించును కాని తుది విజయము ఇన్ షాఅల్లాహ్ అహ్మదియ్య జమాఅత్‌నకు లభించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఏర్పడిన ఖిలాఫత్ వ్యవస్థయే నిజమైన వ్యవస్థ. సమస్త అభివృద్ధి, ప్రపంచ శాంతి, రక్షణ దానితోనే ముడిపడి యున్నది. ఈ వ్యవస్థ ద్వారనే ఇస్లాం గొప్పతనము, విజయము ప్రపంచమంతటా నిరూపితమగును. అందువలనే ఆ విజయమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: “ అల్లాహ్ సాంప్రదాయమిది. మానవున్ని భూమిపై పుట్టించినప్పటి నుండి అతడు తన సందేశహరులకు, ప్రవక్తలకు సహాయము చేస్తూ, వారికి విజయమును చేకూరుస్తాడనే ఈ సంప్రాదాయమును నిరంతరము కొనసాగిస్తూ వచ్చాడు. దీనిని గూర్చి ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు. **ఖతబల్లాహ్ ల అఘ్లిబన్నా అనా వ రసులి**. ఆ విజయమేమనగా అల్లాహ్ తర్కము భూమిపై పూర్తి కావాలని, దానిని ఎవరు ఎదర్కొనకూడదని ప్రవక్తలు సందేశహరులు అభిప్రాయపడుతుంటారో అదే విధముగా అల్లాహ్ తాలా గొప్ప చిహ్నముల ద్వారా వారి నిజాయితిని బహిర్గత పర్చును. ఏ యదార్థమునైతే వారు ప్రపంచములో వ్యాపింప జేయాదలిచారో దాని బీజము వారి హస్తాలతోనే విత్తడం జరుగుతుంది. కాని వారి హస్తాలతో దానిని పరిపూర్ణం చేయదు. అపజయ భయాన్ని కల్గించు సమయంలో వారికి మరణమిచ్చి విరోధులకు పరిహసించుటకు, వేళకోళమాడుటకు, నిందించుటకు, దూషించుటకు అవకాశమును కల్పించును. వారు పరిహసించిన తరువాత తన రెండవ హస్తమును ప్రదర్శించి అసంపూర్ణ లక్ష్యాలను సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి పరుచు సామాగ్రిని కల్పిస్తాడు. అనగా రెండు రకాల శక్తులను ప్రదర్శిస్తాడు. (1) మొదటిది: స్వయముగా ప్రవక్తల హస్తములతో తన సృష్టి హస్తాన్ని ప్రదర్శిస్తాడు. (2) రెండవది : ప్రవక్తల మరణానంతరము కష్టాలు ఎదురైనప్పుడు శత్రువులు బలాన్ని ప్రయోగిస్తూ ఇక వీరి పని అయిపోయినదని ఆలోచించెదరు. ఇక ఈ సంఘము నాశనమగునని విశ్వసించెదరు. సంఘ సభ్యులు కూడ కలవర పడుదురు. వారి ధైర్యము క్షీణించిపోవును. కొందరు దురదృష్టవంతులు మతభ్రష్టులగుదురు. అప్పుడు అల్లాహ్ తాలా రెండవ సారి తన బలమైన సృష్టిని ప్రదర్శిస్తాడు. కూలిపోవు సంఘాన్ని పటిష్టపర్చును. కావున చివరి వరకు సహనము వహించువారు ఈ మహాత్యమును చూడగలరు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజియల్లాహ్ గారి సమయంలో ఈ విధముగానే జరిగినది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మరణం అకాల మరణంగా భావించబడినది. ఎందరో అజ్ఞాన అరణ్యవాసులు మతభ్రష్టులైనారు. అనుచరులు కూడ బాధతో పిచ్చివారిగా మారినారు. అప్పుడు అల్లాహ్ తాలా హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ (ర) ని ప్రతినిధిగా నియమించి రెండవసారి తన సృష్టి నిదర్శనమును చూపెను. నాశనమగు ఇస్లాంను రక్షించెను. ఇచ్చిన వాగ్దానములను పూర్తి చేసెను. “**వలయుమక్కిననల్లహుం దీనహుముల్లజి ఇర్తజలహుం వల యుబద్దిలన్నహుం మిమ్ బాది ఖౌఫిహిం అమ్‌నా.**” (అన్నూర్ సూక్తి :56) అనగా భయస్థితి తరువాత మళ్ళీ వారి పాదములను స్థిరపరుచుదుము.

(అల్ వసియ్యత్ సంచిక, రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 304-305)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తరువాత జమాఅత్‌కు ఇబ్బంది ఏర్పడెను కాని అల్లాహ్ తఆలా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ ద్వారా జమాఅత్‌ను సత్వరమే రక్షించెను. ఎవరైనా ఏదైనా అలజడి సృష్టించుటకు సంకల్పించుకొన్నను వారికి ఆ అవకాశం కూడ దక్కలేదు. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పరమపదించిన తరువాత జమాఅత్‌కు మరొక పెద్ద సమస్యయే ఎదురైనది. కొందరు జమాఅత్ నాయకులు జమాఅత్ నుండి వేరుపడి ఖిలాఫత్ వ్యవస్థనే తిరస్కరించ సాగిరి. ఎంతో క్లిష్టమైన పరిస్థితి ఏర్పడెను. ఇదొక పెద్ద కథనము. చివరికి ఏమైనది?. తుదకు ఖిలాఫత్ విజయము సాధించెను. విజయ పథములో ముందుకు సాగెను. ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ముందుకు వెళ్ళినది. మరల మూడవ ఖలీఫా సమయంలో ఎన్నో కష్టాలు ఎదురైనాయి. అయినా కూడ అల్లాహ్ తాలా తన అనుగ్రహములను కురిపించెను. ప్రభుత్వం ఎంతో విషపూరితమైన కుట్రకు తేర తీసినది. అయినా కూడ జమాఅత్ అభివృద్ధిలో ఆ కుట్ర ఎలాంటి ఆటంకముగా నిలువలేక పోయినది. నాలుగవ ఖలీఫా కాలంలో అత్యంత దారుణమైన కుట్రకు తెరదీసిరి. అలాంటి సమయంలో కూడ అల్లాహ్ తాలా అహ్మదీయుల హృదయాలలో ఒక నిశ్చలత్వంను స్థిరపర్చెను. జమాఅత్ ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందుతూ, నూతన ప్రచార మార్గములను తెరుచుకుంటు ముందుకు సాగెను. ఉపగ్రహాల ద్వారా కూడ ప్రచారం నిర్వహించు స్థాయికి చేరుకున్నది. నేడు ఐదవ ఖలీఫా గారి సమయంలో కూడ ఎన్నో నూతన మార్గములు తెరుచుకోవడమే గాకా, జమాఅత్ సందేశము వేలలో గాకా, లక్షల నుండి కోట్ల వరకు చేరడం జరుగుచున్నది. ఫలితముగా కేవలం ఒకటి రెండు దేశాలలోనే గాకుండా ప్రపంచములో ఎన్నో దేశాలలో వ్యతిరేకత ప్రారంభమైనది. ఈ వ్యతిరేకతయే జమాఅత్ స్వచ్ఛతకు నిదర్శనము. ఇదే అభివృద్ధికి నిదర్శనము. అహ్మదియ్యత్ నుండి దూరం చేయుటకు ప్రయత్నించగా అల్లాహ్ తాలా అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు నూతన మార్గములను తెరచుచున్నాడు. పైగా ప్రగతి పథములో ముందుకు దూసుక వెళ్ళుచున్నది. ఈ తాత్కలిక ఆటంకములు ఏర్పడినను చివరికి ఇస్లాం యొక్క విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి తరువాత వారు స్థాపించిన ఖిలాఫత్ వ్యవస్థ ద్వారనే సాధ్యమని తెలుస్తుంది. వ్యతిరేకులు ఎంత వరకు తమ శక్తులను ఖర్చు చేసినను, వారి భాగ్యంలో అపజయమే మిగిలి యున్నది. మనలో ప్రతి ఒక్కరి విశ్వాసం పటిష్టము చెందుటకు, నిరంతరము సత్కార్యములు కొనసాగించు అవకాశమును అల్లాహ్ తాలా కల్పించు గాకా!. తమ ఆరాధనల శ్రేణిని కూడ ఉన్నత స్థాయిలను అధిరోహించుటకు అవకాశమును కల్పించు గాకా! ఫలితముగా మనము కూడ ఆ అభివృద్ధిలో భాగస్వాములమై పోవుదుము గాకా! (ఆమీన్)

జుమా నమాజ్ తరువాత చౌద్రి హమీద్ అహ్మద్ గారు తండ్రి గౌ॥ చౌద్రి ముహమ్మద్ సులేమాన్ అఖ్తర్ ఆఫ్ ఇంగ్లాండ్ గారి అంత్యక్రియ ప్రార్థన నేను చదివించెదను. వారు 42 సం॥ల వయసులో 20 మే 2017 తేదీన మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون-. గత ఏడు, ఎనిమిది సంవత్సరాలుగా వీరు ఇక్కడే ఉంటున్నారు. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరుడైన హజ్రత్ చౌద్రి మౌలా భక్ష్ గారి మునిమనవడు. వీరు తమ కుటుంబముతో కలసి 1990వ సంవత్సరములో జర్మనికి వచ్చి నివాసం ఏర్పర్చుకొనిరి. అక్కడ కూడ వీరు చాలా శాఖలలో వివిధ సేవలందించిరి. అక్కడి ప్రాంతీయ ప్రచార సెక్రటరిగా, ఖాయిద్ గా , మోతమిద్‌గా కూడ జర్మనిలో సేవలందించిరి. అంతేగాకా సెక్రటరి ఉమూరే ఆమా గా కూడ వీరు సేవలందించిరి. బూసేనియాలో ప్రారంభించిన మొదటి జల్సా సాలానలో జర్మని నుండి ప్రాధినిథ్యం కూడ వహించిరి. ఆటల పట్ల ఎంతో ఆసక్తి ఉండేది. ప్రచార స్టాల్స్‌ను ఎంతో శ్రద్ధగా, క్రమం తప్పకుండా నిర్వహించేవారు. కొన్ని సందర్భాలలో సేవలకులు ఎవరు లేకున్నను వారే స్వయముగా స్టాల్‌ను తెరుచుటకు వెళ్ళేవారు. 2009లో వీరు జర్మని నుండి యు.కే కు వచ్చిరి. ఇక్కడ కూడ వారు ప్రాంతీయ బాలల నాజిమ్ తాఆలిమ్‌గా కూడ సేవలందించిరి.






# జుమా ప్రసంగము

మన జీవితములో మరో రమజాన్ రావడం మన అదృష్టమే. అల్‌హందులిల్లాహ్. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక సందర్భములో ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ నా సమాజానికి రమజాన్ యొక్క విశిష్టత తెలిసినచో వారు సంవత్సరమంతయు రమజాన్ కావలెనని కోరుకుందురు. ఈ విషయమును విన్న ఒక అనుచరుడు ఇలా ప్రశ్నించెను. ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! రమజాన్ యొక్క విశిష్టత ఏమిటి? అందుకు రమజాన్ కొరకు స్వర్గమును నిశ్చయముగా సంవత్సరం మొదటి నుండి చివరి వరకు అలంకరించబడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాదానమిచ్చిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర ఉల్లేఖనాలలో తెల్పినట్లు నిష్ఠాపరతతో ఉపవాసములను కొనసాగించుతూ, తమ ఆత్మ పరిశీలన చేసుకుంటూ రాత్రింభవళ్ళు రమజాన్‌తో గడిపినచో ఆ విశిష్టత లభించును. ఈ స్థితి ఏర్పడినప్పుడే గత పాపములు క్షమించబడుతాయి. వ్యక్తి విశ్వాసములో ప్రగతి చెందును. తన ఆత్మపరిశీలన చేసుకొనును, తమ బలహీనతలను గమనించును, తన కర్మలను చూడును, అల్లాహ్ హక్కులు, మానవుల హక్కుల చెల్లింపుల గురించి ఆలోచించును. తన కర్మలను అల్లాహ్ తఆలా ఇష్టానుసారము మార్చుకొనుటకు ప్రయత్నించును. అప్పుడే పాపములు కూడ క్షమించబడును.

మీరు నిష్ఠాపరతలో అభివృద్ధి చెందుటకే అల్లాహ్ తాలా ప్రతి సంవత్సరము రమజాన్ మాసమును ఏర్పాటు చేసినాడు. ప్రతి కార్యము అల్లాహ్ తఆలా ప్రీతి కొరకే చేయుట దైవభీతి అనబడును. అప్పుడే మీరు ఉపవాసములతో ప్రయోజనము పొందగలరు. షైతాన్ దాడుల నుండి రక్షింపబడుదురు. స్వచ్ఛతతో దైవభీతిని కల్గియుంటూ ఉపవాస వ్రతమును పాటించినచో అల్లాహ్ తాలా రక్షణ వలయంలో చేరెదవు. మానవుడు అల్లాహ్ తాలా రక్షణ వలయంలోకి వచ్చినప్పుడే షైతాన్ నుండి రక్షించబడును. అల్లాహ్ తఆలా రక్షణ నుండి మానవుడు ఏ మాత్రం దూరమైనను ఆవహించుకొనుటకు షైతాన్ సిద్ధముగా యున్నదని షైతాన్ స్పష్టమైన సవాలు విసిరెను. కనుక విశ్వాసములో ప్రగతి, ఆత్మ పరిశీలన ద్వారనే ఒక వ్యక్తి అల్లాహ్ తఆలా శరణమును పొందవచ్చును. మానవుడు ధర్మమును పాటించినప్పుడే ఇది సాధ్యగమును.

"ఏ దైవభీతి కొరకు ప్రవక్తలు అవతరిస్తారో, మానవుడు పవిత్రుడు, పరిశుభ్రమవుతాడో అది ప్రపంచము నుండి అదృశ్యమైనది. పవిత్రత, పరిశుభ్రత ఎంతో మేలైనది. మానవుడు పవిత్రుడు, పరిశుద్ధుడు అయినచో దేవదూతలు అతనితో కరచాలనం చేయుదురు. ప్రజలలో వీటికి ప్రాధాన్యత లేదు. వాస్తవానికి వీటికి ప్రాధాన్యత నిచ్చినచో ప్రతి పధార్ధపు రుచి వారికి ధర్మబద్ధ మార్గములలో లభించును. ధనమును సంపాధించుకొనుటకు ఒక దొంగ దొంగతనం చేయును. కాని ఒకవేళ అతడు సహనంను వహించినచో అల్లాహ్ తాలా ఇతర మార్గాల ద్వారా బహుశా అతనిని ధనవంతున్ని చేయవచ్చును. ఒక వ్యభిచారి వ్యభిచరించును, కాని అతడు ఓర్పును ప్రదర్శించినచో అల్లాహ్ తాలా అతనికి ఇష్టమైన ఇతర ధర్మబద్ధ మార్గముల ద్వార అతని ఆకాంక్షను నెరవేర్చ వచ్చును."

" మన జమాఅత్ లో భక్తి కలుగవలెను. అల్లాహ్ తఆలా ఆశించిన విధముగా నిష్ఠాపరత యున్నవారు రక్షించబడుదురు. దైవభీతి మైదానములో ఖాళీగా యున్నందున ఈ సంస్థను అల్లాహ్ తఆలా దైవభీతి కొరకే స్థాపించాడు."

అల్లాహ్ తఆలా అందించిన ఈ ప్రత్యేక శుభముల రోజులలో మనము అల్లాహ్ తఆలా ఆశించిన విధముగా మనలో మార్పులు కలిగించుకోవలెను. తమ దైవభీతి ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. రమజాన్ వరకు మాత్రమే పరిమితము కాక జీవితములోని శాశ్వత భాగములుగా చేసుకోవలెను. అల్లాహ్ ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 జూన్ 2017 (02 ఎహ్‌సాన్ 1396 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ. بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

**యా అయ్యు హల్లజీనా ఆమనూ కుతిబ అలైకుముస్సియాము కమా కుతిబ అలల్లజీన మిన్ కబ్లికుం లాఅల్లకుం తత్తకూన్.**

అనగా ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించడినది.

మన జీవితములో మరో రమజాన్ రావడం మన అదృష్టమే. అల్‌హందులిల్లాహ్. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక సందర్భములో ఈ విధముగా తెల్పిరి: ఒకవేళ నా సమాజానికి రమజాన్ యొక్క విశిష్టత తెలిసినచో వారు సంవత్సరమంతయు రమజాన్ కావలెనని కోరుకుందురు. ఈ విషయమును విన్న ఒక అనుచరుడు ఇలా ప్రశ్నించెను. ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! రమజాన్ యొక్క విశిష్టత ఏమిటి? అందుకు రమజాన్ కొరకు స్వర్గమును నిశ్చయముగా సంవత్సరం మొదటి నుండి చివరి వరకు అలంకరించబడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాదానమిచ్చిరి.

మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అబూహురైరా (ర) ఇట్లు ఉల్లేఖించిరి. విశ్వాస స్థితిలో, తమ ఆత్మ పరిశీలన చేసుకొంటూ రమజాన్ ఉపవాసములు పాటించిన వాని గత పాపములు క్షమించబడునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. (సహీ బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ సౌమే రమజాన్ హదీస్ 38) ఒకవేళ మీకు రమజాన్ యొక్క విశిష్టత తెలిసినచో మీరు సంవత్సరమంతయు రమజాన్ కావలెనని కోరుకుందురు.

కావున ఈ ఉల్లేఖనాల ద్వారా తెలియనదేమనగా, రమజాన్ విశిష్టత కేవలం ఒక నెలకే పరిమితమై లేదు, కొంత సమయం భోజనంను వీడడనకు పరిమితమై లేదు. ఈ పరిమిత సమయం కోసమే సంవత్సరమంతయు స్వర్గమును అలంకరించడం జరగడం లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర ఉల్లేఖనాలలో తెల్పినట్లు నిష్ఠాపరతతో ఉపవాసములను కొనసాగించుతూ, తమ ఆత్మ పరిశీలన చేసుకుంటూ రాత్రింభవళ్ళు రమజాన్‌తో గడిపినచో ఆ విశిష్టత లభించును. ఈ స్థితి ఏర్పడినప్పుడే గత పాపములు క్షమించబడుతాయి. వ్యక్తి విశ్వాసములో ప్రగతి చెందును. తన ఆత్మపరిశీలన చేసుకొనును, తమ బలహీనతలను గమనించును, తన కర్మలను చూడును, అల్లాహ్ హక్కులు, మానవుల హక్కుల చెల్లింపుల గురించి ఆలోచించును. తన కర్మలను అల్లాహ్ తఆలా ఇష్టానుసారము మార్చుకొనుటకు ప్రయత్నించును. అప్పుడే పాపములు కూడ క్షమించబడును. రమజాన్ ఉపవాసములతో పొందవలసిన ఉద్దేశము ఇదేనని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ తెలిపెను.

నేను పఠించిన సూక్తిలో అల్లాహ్‌తాలా మీరు ధార్మికులు కావలయునని మీకును ఉపవాస నియమము విధించబడినదని తెలుపెను. మీరు నిష్టాపరతలో అభివృద్ధి చెందుటకే అల్లాహ్ తాలా ప్రతి సంవత్సరము రమజాన్ మాసమును ఏర్పాటు చేసినాడు. ప్రతి కార్యము అల్లాహ్ తఆలా ప్రీతి కొరకే చేయుట దైవభీతి అనబడును. అప్పుడే మీరు ఉపవాసములతో ప్రయోజనము పొందగలరు. షైతాన్ దాడుల నుండి రక్షింపబడుదురు. స్వచ్ఛతతో దైవభీతిని కల్గియుంటూ ఉపవాస వ్రతమును పాటించినచో అల్లాహ్ తాలా రక్షణ వలయంలో చేరెదవు. మానవుడు అల్లాహ్ తాలా రక్షణ వలయంలోకి వచ్చినప్పుడే షైతాన్ నుండి రక్షించబడును. అల్లాహ్ తఆలా రక్షణ నుండి మానవుడు ఏ మాత్రం దూరమైనను ఆవహించుకొనుటకు షైతాన్ సిద్ధముగా యున్నదని షైతాన్ స్పష్టమైన సవాలు విసిరెను. కనుక విశ్వాసములో ప్రగతి, ఆత్మ పరిశీలన ద్వారనే ఒక వ్యక్తి అల్లాహ్ తఆలా శరణమును పొందవచ్చును. మానవుడు ధర్మమును పాటించినప్పుడే ఇది సాధ్యగమును.

విశ్వాస స్థితి ప్రామాణికము, దైవభీతి స్థితి ప్రామాణికము ఎలా యుండవలెనో, దానిని ఎలా పొందవచ్చును? అను అంశమును మనకు కేవలం ఈ కార్యము కొరకు అల్లాహ్ తాలా నుండి పంపబడిన వారు మాత్రమే చెప్పగలరు. ఈ విషయము మనకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియ శిష్యుడు మరియు ఈ కాలపు నాయకుని ద్వారనే తెలుస్తుంది. వారిని అల్లాహ్ తాలాయే ఈ కార్యము కొరకు అవతరింప జేసెను. వారే మరల విశ్వాసమును ప్రపంచములో స్థిరపర్చి వారి హృదయాలలో దైవభీతిని కల్గించు విధానాలను మనకు తెలియజేసిరి. అందుకే మనము వారి రచనల నుండి, వారి సమావేశ సంభాషణల నుండి, వారి ఉపదేశముల నుండి వివిధ కోణాలలో ఈ విషయము పట్ల శ్రద్ధ కల్పించ గలుతున్నాము.

హదీస్‌లో తెల్పినట్లుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సెలవిచ్చిరి: ఒక వ్యక్తి విశ్వాస స్థితిలో ఉపవాసము ఉంటూ, తన ఆత్మ పరిశీలన చేసుకున్నచో అతని పాపములన్నియు క్షమించబడుతాయి. ఇది సాధరణమైన విషయమేమి కాదు.

అల్లాహ్ తఆలాను గుర్తించనంత వరకు విశ్వాస ఈ స్థితి లభించదని మనకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిరి. మరల వారిట్లనిరి. అల్లాహ్ తఆలాను గుర్తించడమే ఒక పెద్ద ప్రక్రియ. అల్లాహ్ తాలాను గుర్తించాలి. ఒకవేళ మన గుర్తింపు నామ మాత్రముగానే యున్నచో సంశయముగా ఉన్నచో, మసక భారినట్లుగా ఉన్నచో మన విశ్వాసము ఎన్నడు కాంతివంతముగా లేదా ప్రకాశవంతముగా వెలుగొందదు. అల్లాహ్ తఆలాను ఎలా గుర్తించవచ్చును?. అల్లాహ్ తఆలా లక్షణము రహీమియ్యత్ (పరమకారుణ్యమూర్తి) ప్రకాశముతో ఇది సాధ్యగమును. అనగా దేవుని గుర్తింపు అతని లక్షణమైన రహీమియ్యత్ బహిర్గతమడం వలనే సాధ్యమగును. అంతేగాకా అల్లాహ్ తఆలా యొక్క లక్షణములైన కారుణ్యం, అనుగ్రహం, మహత్యంలలో మనకు అనుభవం ఏర్పడునట్లుగా అతనితో సంబంధము ఏర్పర్చుకొనవలెను. దేవున్ని ఆరాధించడం, మరియు అతనితో గల అనుబంధమును అసాధారణముగా వ్యక్త పర్చుడం వలన ఈ విషయముల పట్ల అనుభవం వచ్చును. ఇంకను వారిట్లనిరి. అల్లాహ్ తఆలా రహీమియ్యత్, శుభము, శక్తి వంటి లక్షణములు అనుభవములోకి వచ్చినప్పుడు అవి తుచ్ఛ కోరికల నుండి మోక్షమును కలిగించును. విశ్వాస బలహీనత, బలహీన నమ్మకము వలన తుచ్ఛ కోరికలు కలుగును. విశ్వాసము బలహీనము కానిచో, అల్లాహ్ తఆలాపై సంపూర్ణ నమ్మకమున్నచో తుచ్ఛ కోరికలు పుట్టవు. మానవునికి పరలోక వరముల కంటే ఎక్కువ ఇహలోక సుఃఖములు, ఆస్తి పాస్తులు ఎంతో ప్రియమైనవి.

(అయ్యామే సులహ్ , రుహాని ఖజాయిన్ సంపుటి 14, పుట 244-245)

నాకు పరలోక వరములు ఎంతో ప్రియమైనవని కొందరు అంటూ ఉంటారు. ఒకవేళ పరలోక వరములు అంతే ప్రియమైనచో ఇహలోక వస్తువులను పొందుటకు ఎంత ప్రయత్నించుచున్నాడో అంతే పరలోక వరములను పొందుటకు ప్రయత్నించును లేదా అంతకన్నా ఎక్కువ ప్రయత్నించును. దీని ద్వార మనకు తెలియునదేమనగా మనకు అల్లాహ్ తఆలా యొక్క శక్తి, రహీమియ్యత్, అతని వాగ్దానములపై నిజమైన నమ్మకము లేదని స్పష్టమైనది. ఈ విషయమును పరిశీలించవలసిన అవసరమున్నది.

విశ్వాసము ఏదో సామాన్యమైన విషయము కాదని ఈ వివరణ తరువాత చాలా స్పష్టమైనది. ఇదెంతో గొప్ప విషయము. ఎంతో గొప్ప లక్ష్యము మనకు విధించబడెను. కేవలం 30 రోజుల ఉపవాస వ్రతము పాటించుటకు లేదా రమజాన్ మాసంను స్వాగతించుటకు ప్రయత్నాలు కొనసాగవు. వీటికి ఎలాంటి ప్రాధాన్యత లేదు. మనము సంవత్సరమంతయు ఈ మాసపు శిక్షణ ద్వారా తమ ఆచరణలను సంస్కరించుకున్నప్పుడు మాత్రమే ఈ మాసపు ప్రాధాన్యత పెరుగుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం రెండు పదాలలోనే మన జీవిత కాలపు ప్రణాళికకు రూపకల్పన చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినాడు కదా అని మనము విశ్వాస స్థితిలోనే ఉపవాస వ్రతమును పాటించాము కావున మన పాపములన్నియు క్షమించబడుతాయని తెలుపుకోవడం సరిపోదు. తమ ఆత్మ పరిశీలన చేసుకుంటూ ఉపవాసములు ఉండాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినచో దాని అర్థం, అల్లాహ్ తాలాతో ఏర్పర్చుకోవలసిన అనుబంధమును కొలుచుకోవలసిన స్థాయిలో తన విశ్వాస ప్రామాణికమును సరిచూసుకోవలెను. అతని ఆదేశాలకనుగుణముగా ఆచరించవలసిన ప్రామాణికము. మనము ఈ ప్రామాణికమునకు అనుగుణముగా నడుచుకుంటున్నామా? లేదా? అని చూసుకోవలసిన అవసరము మనకు ఎంతైనా గలదు.

విశ్వాస స్థాయి, దానిని సరిదిద్దుకోవలసిన విధానాలను తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక చోట ఇట్లనిరి. అల్లాహ్ తఆలాపై విశ్వాసము రెండు రకాలుగా యుండును. ఒకటి కేవలం నాలుక వరకు మాత్రమే పరిమితమై యుండును. దాని ప్రభావము పనులు, కర్మలపై ఏమియును యుండదు. అల్లాహ్ తఆలాపై గల రెండవ రకపు విశ్వాసము, దాని వెంట కర్మల సాక్ష్యము యుండును. ఈ రెండవ రకమైన విశ్వాసము ఏర్పడనంత వరకు నేను అల్లాహ్ తఆలాను నమ్ముచున్నానని మానవుడు అనలేడు. ఒక వైపు అల్లాహ్ తఆలాను నమ్ముచు మానవుడు పాపము ఎలా చేయగలడో నాకు అర్థము కావడం లేదు. ప్రపంచములోని అధిక భాగము మొదటి రకము విశ్వాసమునే నమ్ముదురు.

మరల వారిట్లు తెల్పిరి: “ ఒక వైపు మేము అల్లాహ్ తఆలాను నమ్ముతామని అంగీకరించుచు మరో వైపు ప్రపంచ పాపములలో నిమగ్నమై, పాప మలినములతో కలుషితమైనారని నాకు తెలుసు. అతన్ని ఉపస్థితునిగా, చూచువానిగా నమ్మినను ఏర్పడని ఆ ప్రత్యేకత ఏమిటి?. మానవుడు ఒక చిన్న జాతి వానిగా భావించే వారిలో ఎవరైన ఎదురుగా ఉన్నచో అతని వస్తువును తీసుకెళ్ళుటకు కూడ సంకోశిస్తాడు. అలాంటప్పుడు అతడు ఆ దేవుని ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుటలో ఇంత ధైర్యాన్ని, ఇన్ని తెలివి తేటలను ఎందుకు ఉపయోగిస్తున్నాడు. వాస్తవానికి ఒకవైపు దేవుడున్నాడని విశ్వసించుతున్నట్లు ప్రకటణ కూడ చేయును. ప్రపంచములో అధికులు మేము దేవున్ని నమ్ముతామని తెలుపుతుంటారని నాకు కూడ తెలుసు. కొందరు పరమేశ్వర్ అంటారు, మరి కొందరు గాడ్ అంటారు, ఇంకా కొంత మంది మరో నామముతో అతనిని పిలుస్తుంటారు. కాని ఆచరణ పరముగా వారిని పరీక్షించ దలచినచో వారి ప్రకటణలు కేవలం ఒట్టిమాటలేనని తెలుస్తుంది. వారి విశ్వాసంనకు, వారి ఆచరణలకు ఎలాంటి సంబంధము లేకుండా ఉండును.”

మరల ఇట్లు తెల్పిరి: “ మానవుడు ఒక వస్తువును నమ్మినచో దాని నష్టము నుండి కాపాడుకుంటూ, దాని లాభములను పొందుటకు ప్రయత్నించుట మానవుని విశిష్టత. సంఖియా అను విషమును కొద్ది మోతాదులో మ్రింగినను ప్రాణము పోవునని అతనికి తెలుసు. అందుకే దానిని మ్రింగుటకు అతడు సాహసించడు. ఎందుకనగా దానిని మ్రింగినచో ప్రాణము పోవునని అతనికి తెలుసును. కనుక అల్లాహ్ తఆలాను నమ్మిన తరువాత విశ్వాస ఫలములను పొందుటకు ఎందుకు ముందుకు రావడం లేదు. సంఖియాకు సమానంగా కూడ అల్లాహ్ తఆలాను నమ్మినచో అతని

కోరికలు, ఉద్రేకములు చనిపోవును. కాని అలా జరగడం లేదు. అందుకే అతని ప్రకటణ కేవలం ఒట్టి మాటలకే పరిమితమని చెప్పుకోవచ్చును. విశ్వాసానికి నమ్మక స్థాయిని కల్పించలేదు. అతడు తన మనస్సును వంచించుకుంటున్నాడు. అంతేగాకా నేను దేవున్ని విశ్వసిస్తున్నానని తనను తాను భ్రమలో పడేసుకుంటున్నాడు. కనుక అల్లాహ్ తఆలాపై గల నమ్మకమును మొదట సరిదిద్దుకొనుట మానవుని ప్రథమ బాధ్యత. అనగా దానిని తన కర్మలతో నిరూపించి చూపవలెను. అల్లాహ్ తఆలా వైభవమునకు, అతని ఆదేశములకు విరుద్ధముగా అతని ద్వారా ఎటువంటి కార్యము, కర్మ సంభవించకూడదు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 312-313)

ఇది ఒక విశ్వాసి ఆత్మ పరిశీలనచేసుకొను పద్ధతి. రమజాన్ నెలలో ఒక ప్రత్యేక వాతావరణము ఏర్పడును. ఇతరులను చూసినప్పుడు కూడ ఆరాధనలు, పుణ్య కార్యములు తలపెట్టుట వైపు శ్రద్ధ ఏర్పడును. ఇటువంటి వాతావరణములో తమ ఆరాధనలు, పుణ్య కార్యకముల వైపు శ్రద్ధ వహించుచు తమ కర్మలను పరిశీలించుకొంటూ మనము మన అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుచు తమ గత పాపముల పట్ల క్షమాపణ కోరవలెను. అనంతరం ఈ రమజాన్ మాసపు ఆరాధనలను, వచ్చిన మార్పులను మిగతా జీవితపు భాగముగా మార్చుకోవలెను. ఒకవేళ ఈ మాసములో పాపములు క్షమించబడి, స్వర్గ ద్వారములు తెరచుకోబడినచో ఆ ద్వారములను ఎల్లప్పుడు తెరుచుకొనునట్లు గానే నడుచుకోవలెను. రమజాన్ మాసపు అనుగ్రహములను పొందుటకు మనము అల్లాహ్ ఆస్థానములో ఎంతో విధేయతతో వెూకరిల్లవలెను. ఆ మాసపు అనుగ్రహములను పొందువారలుగా అల్లాహ్ తాలా మనలను తీర్చిదిద్దు గాకా! ఉపవాసముల లక్ష్యం నిష్టాపరతను పొందడం. కావున అల్లాహ్ తాలా మనకు ఆ ప్రామాణికమును చేరుకొను అవకాశమును కల్పించును గాకా!.

దైవభీతిలో ప్రగతి చెందుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు చూపిన వివిధ మార్గాలను వారి రచనల ఆధారముగానే నేను మీ ముందు ప్రస్తావించెదను. దైవభీతిలో ప్రగతి చెందినప్పుడే మానవుని విశ్వాస స్థాయి కూడ ప్రగతి చెందును. నేను ముందుగా తెల్పినట్లు, విశ్వాస స్థితిలో, ఆత్మ పరిశీలన చేసుకొంటూ రమజాన్ గడపవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలపడంలో గల ఆంతర్యము దైవభీతిలో ప్రగతి చెందుచు తమ స్థితులను అల్లాహ్ తఆలా ఇష్టానుసారముగా మార్చుకొంటూ ఈ రోజులను గడపమని అర్థము. ఈ మాసము నుండి విజయవంతముగా ముందుకెళ్ళినచో దైవభీతి జీవిత శాశ్వత భాగమగును. కేవలం రమజాన్ మాసములోనే తమ స్థితిగతులను చక్కదిద్దుకోకుండా జీవితమంతయు చక్కదిద్దుకొంటూ ఈ అనుగ్రహమును సదా పొందుటకు ప్రయత్నించవలెను.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మన దృష్టిని ఈ అంశము వైపు మళ్లించుతూ ఇట్లనిరి: పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇస్లామీయ బోధనల ఉద్దేశము కూడ దైవభీతి కలిగించుటయే. కాని నేడు మనకు ఇది కనిపించడం లేదు. ఉపవాసములు ఉంటారు, నమాజులు సలుపుతారు కాని దైవభీతి లేనందున ఈ నమాజులు, ఉపవాసములు వారిని పాపిస్టులుగా మార్చుచున్నవి. నేడు మనము చూస్తున్నట్లుగా ఇస్లాం నామమున ఉగ్రవాదము కొనసాగుచున్నది. అమాయకులను హత మార్చుచున్నారు. ఇదంతయు దైవభీతి లేనందునే జరుగుచున్నది. ప్రతి రోజు ఏదో ఒక సంఘటణ జరుగుతూనే ఉంటుంది. ఇదంతయు ముసల్మానులు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో క్రూరముగా అఫ్గానిస్తాన్‌లో వందలకు పైగా జనులను హతమార్చడం జరిగినది. ఇలాంటి వారికి రమజాన్ ఎలా లబ్ది చేకూర్చుతుంది?. ఈ చర్య వలన వారు ఏదైన ప్రయోజనమును పొందారా?. అదీ లేదు. ఎందుకనగా వీరు అల్లాహ్ ఆదేశాలకు భిన్నముగా నడుచుకొను వారు. వీరు అల్లాహ్ తాలా బోధనల నుండి దూరమగుచున్న వారు. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా మనకు ఇలా తెల్పిరి: దైవభీతి లేనిచో నమాజ్‌లు కూడ వ్యర్థమైనవే, అవి నరకములో పడవేయును. అట్టి నమాజ్‌లు నరకమునకు తాళము చెవి వంటివి. అవి నరకము వైపు తీసుకెళ్ళను.

( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 48)

కావున ఇలాంటి దైవభీతి లేని వారికి రమజాన్ మాసము ఏ విధముగా ప్రయోజనమును చేకూర్చుతుంది. అదే విధముగా అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పేరున హింసకు పాల్పడుచున్న వారు ఎన్నడు రమజాన్ నుండి ప్రయోజనము పొందలేరు. అల్లాహ్ తఆలా వారిని తప్పక శిక్షించును.

కావున నేడు మనము హింస, దౌర్జన్యముతో కూడిన వారి సంఘటనలను గూర్చి విన్నచో లేదా చూసినచో ముందుగా ఈ క్రూరుల నుండి మనలను వేరు చేసి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)ను విశ్వసించే అనుగ్రహమును అల్లాహ్ తాలా మనకు కల్పించినందులకు అహ్మదీయులమైన మనము గతము కంటే ఎక్కువ క్షమాపణలు యాచించుచు, అల్లాహ్ తఆలాను ప్రశంసించుచు తమ కర్మలను పరిశీలించుకొంటూ తమ విశ్వాసమును దృఢపరచుకొనుటకు ప్రయత్నించు కోవలెను. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు అల్లాహ్‌ను చేరు అతి సులువు మార్గమును చూపినందులకు మనము అధికముగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపుకోవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరల ఇట్లనిరి. విశ్వాసమునకు మూలము దైవభీతి, పవిత్రత. దీనితోటే విశ్వాసము మొదలగును. దీని ద్వారనే అది పెరుగును. తుచ్ఛ కోరికలు నలిగిపోవును.

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 243)

దైవభీతి లేనిదే విశ్వాసము ఏర్పడదని వారి ఈ ఉపదేశముతో మరింత స్పష్టమైనది. దైవభీతి కేవలం విశ్వాసమునకే మూలము గాకా, విశ్వాస రక్షణకు, దాని ఎదుగుదలకు కూడ మూల కారణమేనని కూడ అర్థం అవుచున్నది. దైవభీతి వలనే సత్కార్యములు ఆచరణలోకి వచ్చును. అల్లాహ్ ప్రీతికి అనుగుణమైన సత్కార్యముల వలన విశ్వాసము పెరుగును. కావున దైవభీతిలో వృద్ధి చెందనిదే రమజాన్ మాసపు ప్రాముఖ్యత ఫలములు కూడ లభించవని దీనితో స్పష్టమైనది. దైవభీతి వృద్ధి చెందినచో విశ్వాసము పెరుగును. ఆత్మ పరిశీలన జరుగును. ఆత్మ పరిశీలన వైపు దృష్టి కేంద్రీకరించుకున్నచో మానవుడు తన ఆత్మను పరిశీలించుకొనును. ఫలితముగా తుచ్ఛ కోరికలు కూడ నలిగిపోవును. తుచ్ఛ కోరికలు నలిగిన తరువాత అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినచో అతని సామీప్యము లభించును.

దైవభీతి వాస్తవికతను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. "ఏ దైవభీతి కొరకు ప్రవక్తలు అవతరిస్తారో, మానవుడు పవిత్రుడు, పరిశుభ్రమవుతాడో అది ప్రపంచము నుండి అదృశ్యమైనది. పవిత్రత, పరిశుభ్రత ఎంతో మేలైనది. మానవుడు పవిత్రుడు, పరిశు ద్దుడు అయినచో దేవదూతలు అతనితో కరచాలనం చేయుదురు. ప్రజలలో వీటికి ప్రాధాన్యత లేదు. వాస్తవానికి వీటికి ప్రాధాన్యత నిచ్చినచో ప్రతి పధార్థపు రుచి వారికి ధర్మబద్ధ మార్గములలో లభించును. ధనమును సంపాధించుకొనుటకు ఒక దొంగ దొంగతనం చేయును. కాని ఒకవేళ అతడు సహనంను వహించినచో అల్లాహ్ తాలా ఇతర మార్గాల ద్వారా బహుశా అతనిని ధనవంతున్ని చేయువచ్చును. ఒక వ్యభిచారి వ్యభిచరించును, కాని అతడు ఓర్పును ప్రదర్శించినచో అల్లాహ్ తాలా అతనికి ఇష్టమైన ఇతర ధర్మబద్ధ మార్గముల ద్వార అతని ఆకాంక్షను నెరవేర్చ వచ్చును." మరల వారిట్లు తెల్పిరి: " హదీసులో ఇలా గలదు, ఒక వ్యక్తి విశ్వాసిగా మారనంత వరకు దొంగతనం చేస్తూనే ఉండును. ఒక మేకకు పులి ఎదురుపడినప్పుడు అది ఇతరుల చేను తినడం ప్రక్కకు పెట్టుము ధర్మబద్ధమైన దానిని కూడ తినడం మరచిపోవును. ఇది వాస్తవం. మానవులకు దేవుని పట్ల ఈ మేకకు ఉన్నంత భయభక్తులు కూడ లేవు."

సమావేశం కొనసాగినందున ఈ సంభాషణలను పత్రికలో పొందుపర్చడం జరిగినది. అందులో ఈ విధముగా గలదు. హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి: " హదీసులో ఇలా గలదు, ఒక వ్యక్తి విశ్వాసిగా మారనంత వరకు దొంగతనం చేస్తూనే ఉండును. ఒక మేకకు పులి ఎదురుపడినప్పుడు అది ఇతరుల చేను తినడం ప్రక్కకు పెట్టుము ధర్మబద్ధమైన దానిని కూడ తినడం మరచిపోవును. ఇది వాస్తవం. మానవులకు దేవుని పట్ల ఈ మేకకు

ఉన్నంత భయభక్తులు కూడ లేవు. ఒకవేళ ఉన్నచో వారు పాపములు చేయరు.”

మరల ఇట్లు తెల్పిరి: “దైవభీతియే అసలైన ఉద్దేశము, మూలము. ఇది లభించిన వ్యక్తి సర్వమును పొందును. ఇది లేనిదే చిన్న పాపముల నుండి అయినా, పెద్ద పాపముల నుండి అయినా మానవుడు తప్పించుకోలేడు. ప్రజా ప్రభుత్వ అధికారులు మానవులను పాపాల నుండి కాపాడలేరు. ఎందుకనగా వారు అనుక్షణం ప్రజలతో ఉంటూ వారిలో భయాన్ని కల్పించలేరు. మానవుడు తనను తాను ఎవరు చూడడం లేదని భావించి పాపము చేయును. లేనిచో పాపములు చేయడు. దేవుడు నన్ను చూడడం లేదని భావించినప్పుడే మానవుడు నాస్తికుడిగా మారును. అప్పుడతడు నా దేవుడు నాతో యున్నాడు, నన్ను చూస్తున్నాడని భావించడు. భావించినచో అతడెన్నడు పాపము చేయడు. ప్రతి విషయము దైవభీతిపై ఆధారపడియున్నది. దీని నుండే ఖుర్‌ఆన్ ప్రారంభించెను. ایاک نعبد وایاک نستعین۔ తో దైవభీతియే ఉద్దేశము. మానవుడు పని చేయును కాని భయము వలన దానిని తనకు అంటగట్టడానికి సాహసించడు. దానిని దేవుని సహాయమని భావించును. ایاک نستعین۔ అని నీ సహాయముతోనే ఈ ఆరాధన చేస్తున్నాను, నీ అనుగ్రహముతోనే ఈ ఆరాధన చేస్తున్నాను, లేనిచో ఈ ఆరాధన చేయలేనని అనును. ఆరాధన చేయుటకు అల్లాహ్ తఆలా ముందు కూడ అనుగ్రహించాలని భవిష్యత్తు కొరకు సహాయము యాచించును. ఇది దైవభీతి ప్రామాణికము.

రెండవ అధ్యాయము కూడ ھدی للمتقین తోనే ప్రారంభమైనది. మానవుడు ధర్మబద్ధుడు అయినప్పుడే ప్రార్థన, ఉపవాసము, దానము మొ॥నవి ఆమోదించబడును. అప్పుడే పాపములు చేయాలనే ఆలోచనను అల్లాహ్ తాలా అంతమొందించును. ఆ తరువాత భార్య అవసరము ఏర్పడినచో భార్యను, మందుల అవసరము వచ్చినచో మందులను సమకూర్చును. ఏ వస్తువు అవసరము వచ్చినను అతడు దానిని సమకూర్చును. అంతేగాకా తాను ఉహించని మార్గాల ద్వారా అల్లాహ్ సిరి సంపధలను అనుగ్రహించును.”

మరల వారిట్లు తెల్పిరి: ఇంకను వారిట్లనిరి. “పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక సూక్తి గలదు. اِنَّ الَّذِیْنَ قَالُوْا رَبُّنَا اللّٰہُ ثُمَّ اسْتَقَامُوْا تَتَنَزَّلُ عَلَیْہِمُ الْمَلٰٓئِکَۃُ اَلَّا تَخَافُوْا وَلَا تَحْزَنُوْا۔ దీని ఉద్దేశము కూడ దైవభీతియే. (అనగా అల్లాహ్ మా పోషకుడని చెప్పిన తరువాత స్థిరత్వంతో ఈ విశ్వాసముపై నిలిచినవారు. అల్లాహ్ మా పోషకుడు, అతడే మా అసవరాలను తీర్చును. అతడే మమ్ములను పోషించును అని ప్రకటించుకున్నచో మీ గత కర్మల గురించి మీరు భయపడకుము, ఇప్పుడు మీరు దైవభీతిని అవలంభించినందున మీరు భయపడకుమని సందేశమందించుచు వారిపై దేవదూతలు అవతరింతురు.) మరల వారిట్లు తెల్పిరి: **సుమ్మస్తకాము** అనగా వారిపై భూకంపము వచ్చినను, వారిపై ఆపదలు వచ్చినను, విపత్తులు ఎదురైనను, తూఫానులు ఎదురైనను వారు తమ వాగ్దానముల నుండి వెనుకడుగు వేయరు. ఇలాంటి వారిని గూర్చి అల్లాహ్ తాలా మరల ఇలా సెలువిచ్చెను. వారు తమ వాగ్దానములపై నిలుచున్నచో, స్వత్యత, విధేయతలను ప్రదర్శించినచో అందుకు ప్రతి ఫలముగా **తతనజ్జల్ అలైహిముల్ మలాఇకతూ** అనుచూ అనగా మీరు భయభ్రాంతులకు గురి కాకుము, అల్లాహ్ తాలా మిమ్ము రక్షించును అని ధైర్యము చెప్పుచూ దేవదూతలు వారిపై అవతరించెదరు. **వఅబ్షిర్ బిల్ జన్నతి అల్లతి కుంతుం తూఆదూన్** (హామీమ్ సజ్దా: 31) అంతేగాకా మీరు స్వర్గములో ఆనందముగా ఉండుము అని శుభవార్తనిచ్చెదరు. ఇక్కడ పేర్కొనబడిన స్వర్గము అనగా ఈ ప్రపంచ స్వర్గము. పవిత్ర ఖుర్‌ఆన్‌లో తెల్పినట్లుగా **వల ఇన్ మఖామ రబ్బిహీ జన్నతాన్** (రహ్మాన్ : 47) మరల అల్లాహ్ తాలా ఇట్లు తెలుపెను: نحن اولیاء کم فی الحیوۃ الدنیا وفی الأخرۃ۔ ఇహపరలోకములో మేము మీకు మిత్రులము, పోషకులమని కూడ గలదు.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 251-253)

స్థిరత్వముతో పుణ్యములను ఆచరించువారి పాపములను అల్లాహ్ తఆలా క్షమించును. ఇంత వరకే కాక వారికి ఇహలోక వరములు కూడ ప్రసాదించబడును. పరలోకములో కూడ దేవుడు మిత్రునిగా, పోషకునిగా యుండును. స్థిరత్వముతో అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు ఈ రమజాన్ మాసంలో తమ జీవితములను గడుపువారు, తమ స్థితులను మార్చుకొనుటకు మనలోని ప్రయత్నించువారు ఎంతో అదృష్టవంతులు.

దైవభీతి, స్థిరత్వము అవర్చుకొనుటను గూర్చి తెలుపుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒకచోట ఇట్లు తెల్పిరి: ప్రారంభములో ఇస్లామును స్వీకరించిన వారికి సహనం వహించవలసి యుండును. అనుచర వర్గీయులపైన కూడ ఇలాంటి ఒక కాలం వచ్చిపడినది, అప్పుడు వారు ఆకులను భుజించి తమ ఆకలిని తీర్చుకున్నారు. కొన్ని సందర్భాలలో రొట్టె ముక్కలు కూడ లభించేవికావు. అల్లాహ్ తాలా స్వయముగా వారిపట్ల సానుభూతి చూపనంత వరకు ఏ ఒక్కరు కూడ వారి పట్ల సానుభూతి చూపించేవారు కాదు. మానవుడు దైవభీతిని అలవర్చుకున్నప్పుడు దేవుడూ వారి కొరకై ద్వారములు తెరువును. **మన్‌యత్త కిల్లాహ్ యజ్ అల్‌ల్లహు మఖ్రజన్ వ యర్జుక్‌హూ మిన్ హైసు లా యఅతసిబూ** (అత్తలాక్: 3-4). దేవునిపై స్వచ్ఛతతో కూడిన విశ్వాసమును కల్గి యుండుము. దాని ద్వారనే అన్ని సాధ్యమగును. స్థిరత్వము కూడ లభించును. ప్రవక్తలకు లభించు ఉన్నత స్థాయికూడ ఈ స్థిరత్వము వలనే లభించును. కేవలం నామ మాత్రపు నమాజ్‌లతో, ఉపవాసాలతో ఏ ప్రయోజనం చేకూరును?.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 204)

రమజాన్ మాసములో కేవలం నామ మాత్రపు నమాజ్‌లతో,ఉపవాసాలతో ఎలాంటి ప్రయోజనం చేకూరదు. స్థిరత్వముతో నిష్కాపరతతో వాటిని ఆచరించినప్పుడే ప్రయోజనం కల్గును.

దేవుని అనన్య శుభముల ద్వారములు మన కొరకు తెరుచుకొనుటకు అల్లాహ్ తఆలా మనలను నిష్కాపరులుగా చేయదలచెను. రమజాన్‌లో ప్రత్యేకంగా అల్లాహ్ తఆలా తమ శుభముల ద్వారములను దైవభీతిని అవలంభించువారి కొరకు తెరుచును.

నిష్కాపరుడగుటకు కేవలం పాపములను వీడుటయే కాక పుణ్యములు కూడ చేయవలసి యుండును. దీనిని వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇట్లనిరి. “నిష్కాపరుడగుటకు పెద్ద పెద్ద విషయములు అనగా వ్యభిచారము, దొంగతనము, ఇతరుల హక్కులను హరించుట, దర్పనము, అమర్యాద, లోభితనము వంటి వాటిని పూర్తిగా వీడవలెను. ఈ నీచ ప్రవర్తనలను వీడి వీటి బదులు సద్గుణములలో ప్రగతి చెందవలెను. ప్రజలతో మృదుత్వము, సత్ప్రవర్తన, సహానుభూతితో వ్యవహరించవలెను. అల్లాహ్ తఆలాతో నిజమైన విశ్వసనీయత, సత్యమును చూపవలెను. సేవ చేయుటకు మంచి అవకాశములను అన్వేషించవలెను. ఈ విషయములతో మానవుడు నిష్కాపరుడనబడును. ఈ విషయములు కలిగియున్న వారే నిజమైన నిష్కాపరులు అనబడుదురు. సమస్త మంచి అలవాట్లు లేక ఒక్కొక్క మంచి అలవాటు ఒకరిలో యున్నచో అతడు నిష్కాపరుడు అనబడడు. ఇటువంటి వ్యక్తుల కొరకే అల్లాహ్ తఆలా لا خوف علیھم ولا ھم یحزنون۔ అని చెప్పెను. అనంతరం వారికి ఏ అవసరమం మిగులును. అల్లాహ్ తఆలా وھو یتولی الصلحین۔ తెలిపినట్లు ఇటువంటి వారికి అల్లాహ్ తఆలా స్వయముగా పోషకునిగా మారును. (అల్ ఆరాఫ్: 197). హదీస్ షరీఫ్‌లో ఇలా గలదు. అల్లాహ్ తాలా అట్టి వారికి చేతులుగా మారును, ఫలితముగా వారు పట్టుకొందురు. వారికి కన్నుల వలే మారును. వాటి ద్వార అతడు వీక్షించును. అతని చెవుల వలే మారును. వాటి ద్వారా అతడు ఆలకించును. అతడి కాళ్ళ వలే మారును, వాటి ద్వార అతడు నడుచును. మరొక హదీస్‌లో ఇలా గలదు. నా మిత్రునితో పోరాడువానితో అతనితో కాదు నాతో పోరాడుమని ప్రకటించునని కూడ గలదు. మరొక చోట ఇలా గలదు: అల్లాహ్ మిత్రునితో పోరాడు వారిపై అల్లాహ్ ఏ విధముగా దాడి చేయుననగా, పులి పిల్లలను తీసుకొని పోవునప్పుడు పులి ఎంత దీటుగా దాడి చేయునో అంతకు రెట్టింపు దీటుగా దాడి చేయును. ”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 400-401).

మరల దైవభీతిని గూర్చి మరియు తన అవతరణ ఉద్దేశమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: దైవభీతితో కూడిన మైదానం ఖాళీగా ఉన్నదనే లక్ష్యముతోనే అల్లాహ్ తలా నన్ను అవతరింపజేసెను. దైవభీతి కావలెను. ఖడ్గం ఎత్తవలసిన అవసరము నేడు లేదు. నేడు ఇది అధర్మము. ఒకవేళ మీరు దైవభీతిని కల్గియున్నచో ప్రపంచమంతయు మీ అడుగుజాడలో నడుచుటకు సిద్ధముగా నుండును.

అందుకే మీలో దైవభీతిని సృష్టించుకొనుము. మద్యము సేవించువారు, ఏవరి ధర్మములో మద్యపాన సేవనం, జూదమునకు అనుమతి గలదో వారికి దైవభీతిని అలవర్చుకోవలసిన అవసరం ఏమియున్నది. వారు సత్యముతో పోరాడుచున్నారు. కావున అల్లాహ్ తాలా మన జమాఅత్ సభ్యులకు చెడులతో పోరాడు భాగ్యమును , అదృష్టమును కల్పించుగాకా!, అంతేగాకా పవిత్రత, పావనంలో ప్రగతి చెందువారలుగా తీర్చిదిద్దును గాకా!. ఇది పెద్ద విజయము. దీనిని మించి ప్రభావం చేయు మరోక సాధనం లేదు. నేడు ప్రపంచములో గల ధర్మములన్నింటిని క్షుణ్ణముగా పరిశీలించి చూడుము. దైవభీతి కనుమరుగైనది. ప్రపంచ సౌఖ్యములను అల్లాహ్ తాలాయే సృష్టించినాడు. కాని నేడు ఆ అల్లాహ్‌యే కనుమరుగైనాడు. స్వచ్ఛమైన దైవాన్ని అవమానించడం జరుగుతుంది. కాని నేడు అల్లాహ్ తాలా తనను తాను గుర్తింపజేసుకోదలచినాడు. ప్రపంచము అతనిని గుర్తించాలని కోరుకుంటున్నాడు. ఎవరైతే ప్రపంచమునే దైవముగా భావించెదరో అది వారిని కాపాడలేదు".

(మల్ఫూజాత్ సంపుటి4, పుట 357-358)

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. " బైఅత్ మాత్రమే చేసి అల్లాహ్ తఆలా శిక్ష నుండి తప్పుకోదలచినవారు తప్పు చేయుచున్నారు. మనసు వారిని మోసము చేసెను. ఎంత మోతాదులో వైద్యుడు రోగికి మందు ఇవ్వదలచినాడో అంత మోతాదులో రోగి త్రాగనిచో స్వస్థత ఎలా కలుగును...... దేవుని ప్రకోపము నుండి రక్షించునంత వరకు పవిత్రత ఏర్పరచుకొని, దైవభీతిని అవలంభించుకొనుము. క్షమాపణ కోరువారిని అల్లాహ్ తఆలా కరుణించును. ఇలా కానిచో ప్రపంచములో అంధకారము రాజ్యమేలును. మానవుడు నిష్టాపరుడు అయినప్పుడు అల్లాహ్ తఆలా అతని, అతనికెదురుగా యున్న వ్యక్తిలో వ్యత్యాసము ఏర్పాటు చేయును."

" మన జమాఅత్ లో భక్తి కలుగవలెను. అల్లాహ్ తఆలా ఆశించిన విధముగా నిష్టాపరత యున్నవారు రక్షించబడుదురు. దైవభీతి మైదానములో ఖాళీగా యున్నందున ఈ సంస్థను అల్లాహ్ తఆలా దైవభీతి కొరకే స్థాపించాడు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 361-363)

మన జీవితంలో మరొకసారి రమజాన్ మాసము రావడం, అది కూడ మీలో దైవభీతి కలుగుటకే రమజాన్ వచ్చునని అల్లాహ్ తఆలా తెలుపుట, దైవభీతి కొరకే అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెలిపిన దరిమిలా మన జీవితములలో రమజాన్ వచ్చుట మనపై ఒక గొప్ప భారమును మోపును. కనుక మనము అనుక్షణం మన స్థితులను పరిశీలించుకోవలెను. అల్లాహ్ తఆలా అందించిన ఈ ప్రత్యేక శుభముల రోజులలో మనము అల్లాహ్ తఆలా ఆశించిన విధముగా మనలో మార్పులు కలిగించుకోవలెను. తమ దైవభీతి ప్రామాణికములను పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. రమజాన్ వరకు మాత్రమే పరిమితము కాక జీవితములోని శాశ్వత భాగములుగా చేసుకోవలెను. అల్లాహ్ ఇందుకు మనందరిని అనుగ్రహించుగాకా!

జుమా నమాజ్ తరువాత నేను గౌ॥ ఖ్వాజా అహ్మద్ హుసేన్ దర్వేష్ ఖాదియాన్ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివించెదను. వీరు 92 సంవత్సరాల వయస్సులో దివి: మే 31, 2017 న పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు 1926 సంవత్సరము ఖాదియాన్ గ్రామమునకు సమీపంలో గల సిక్వా అను పల్లేలో జన్మించిరి. వీరి తాతా గారు మరియు వారి ఇరువురు సోదరులు గౌ॥ మియాం జమాలొద్దీన్ గారు, గౌ॥ మియాం ఖైరొద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. ఖ్వాజా అహ్మద్ హుస్సేన్ గారి బాల్యం చాలా పేదరికంలో గడినది. 9 సంవత్సరాల వయస్సులో వీరు వారి కుటుంబముతో ఖాదియాన్‌కు వచ్చిరి. కుటుంబ పరిస్థితుల వలన విద్యాభ్యాసం చేయలేక పోయిరి. కాని వారిని చదువుకోవాలనే కోరిక అమితముగా ఉండేది. వారు స్వయముగా పవిత్ర ఖుర్ఆన్ పఠణమును నేర్చుకొనిరి. ఖాదియాన్‌లో హజ్రత్ రెండవ ఖలీఫాగారి ప్రశ్నోత్తర కార్యక్రమాలలో పాల్గొనేవారు, ఈ విధముగా వారు తమ విజ్ఞానాన్ని పెంచుకోనిరి.

దేశ విభజన సమయంలో హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) ప్రోత్సాహకం ప్రకారం మరియు వారి తల్లిదండ్రుల సలహాతో వారు ఖాదియాన్‌లో ఉండుటకు సముఖతను చూపిరి. ఆ విధముగా వారు దర్వేష్ గా గుర్తింపబడిరి. దర్వేష్‌ల జీవన భృతి చెల్లించుటకు ఒక సమయంలో అంజమన్ వద్ద ధనము లేకుండెను. ఆధాయ మార్గాలు తక్కువగా ఉండేవి. అలాంటి పరిస్థితులలో నైపుణ్యం గల దర్వేషులను ఆధాయ మార్గాలను అన్వేషించండని తెలుపడం జరిగినది. వీరికి టైలరింగ్ వచ్చేది. కావున వీరు 1953 నుండి 62 వరకు దక్షణ భారతదేశంలో జీవనం కొనసాగించుతూ తన ఆధాయ మార్గాన్ని తానే సమకూర్చుకొనెను. ఆ తరువాత ఖాదియాన్ తిరిగి వచ్చిరి. సదర్ అంజుమన్ అహ్మదియ్యాలోని వివిధ శాఖలలో చాలా కాలం వరకు సేవలు అందించిరి. 1989వ సంవత్సరములో వీరు పదవి విరమణ చేసిరి. జమాఅత్ సేవతో పాటు, మస్జిద్ ముభారక్ ముందు గల ద్వారము వద్ద కుట్టు దుకాణము తెరుచుకొనిరి. క్రమం తప్పకుండా నమాజ్‌లు సల్పేవారు, తహజ్జుద్ సల్పేవారు, ఎంతో నిశబ్దముగా, నిర్మల మనస్థత్వం గలవారు వీరు.

జల్సా సాలానా యు.కే 2005లో వీరికి పాల్గొన అవకాశం కూడ దక్కినది. రెండవ ఖలీఫా నుండి 5వ ఖలీఫా వరకు నలుగురు ఖలీఫాలను చూసే భాగ్యము కూడ వీరికి దక్కినది. ఎల్లప్పుడు తమ పని తాము చేసుకునేవారు, పిల్లలను కూడ ఖిలాఫత్‌తో అనుబంధమును పెంచుకొనుటకు ప్రోత్సహించేవారు. వారి మొదటి వివాహం వారి బంధువులలోనే జరిగినది. కాని మహిళలందరిని పాకిస్తాన్‌కు పంపమని ఆదేశించడం వలన వీరు తమ భార్యను కూడ పాకిస్తాన్‌కు పంపిరి. వీరి తల్లి అహ్మదీయేతురాలు కావున వారికి, వీరి భార్యకు సరిగా పడనందున వారి బంధము తెగిపోయినది. ఆ తరువాత 1953లో హైద్రాబాద్ నుండి హమీదా భేగం సాహిబా గారితో మరల వివాహం జరిగినది. వారితో వారికి నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. వీరి కుమారుడు ఖ్వాజా బషీరొద్దీన్ గారు తాలిముల్ ఇస్లాం స్కూల్ ఖాదియాన్‌లో ప్రాధానోపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. వీరి ఒక కుమార్తే సల్మా ఖమర్ గారు నసీర్ అహ్మద్ ఖమర్ గారు ఎడిషినల్ వకీల్ ఇషాఅత్ లండన్ గారి భార్య. అదే విధముగా వారి అల్లుడు హఫీజ్ బట్టి గారు కూడ ఖాదియాన్‌లో సేవలందిస్తున్నారు.

వారి కుమార్తే అయినా నసీర్ ఖమర్ గారి శ్రీమతి గారు ఇట్లు వ్రాసిరి : వారిలో ఎన్నో సుగుణాలు గలవు. దుఆ చేయువారు, సున్నిత స్వభావం గలవారు, సంతోషంతో ఉండేవారు, ఖిలాఫత్ పట్ల అమితమైన ప్రేమానురాగాలు కలవారు, చాలా సహృదయులు. మరల వారిట్లు వ్రాసిరి: నా వివాహం తరువాత నేను రబ్వాకు వెళ్లినప్పుడు కొంత ఆందోళన చెందే దానిని, అందుకు నీవు ఎందుకు ఆందోళన చెందుచున్నావు. నీవు ఎంతో అదృష్ట వంతురాలివి, హుజూర్ గారి జుమ ప్రసంగమును ప్రత్యక్షముగా ఆలకిస్తున్నావు. మస్జిద్ పట్ల ఎల్లప్పుడు వారికి అభిమానం ఉండేది. ప్రతి నమాజ్‌కు వారు మస్జిద్‌కు వెళ్లి నమాజ్ సల్పేవారు. కొన్ని సంవత్సరాల క్రితం వారికి స్ట్రోక్ రావడం వలన వారు మస్జిద్‌కు వెళ్లలేకుండిరి. అందుకని కనిపించిన వారందరిని నేను మస్జిద్‌కు వెళుటకు కావలసిన శక్తిని నాకు ఇవ్వమని అల్లాహ్‌తో దుఆ చేయమని తెలుపేవారు. ఎన్నో ఉత్తమ గుణగణాలు గలవు. అల్లాహ్ తాల వారి స్థాయిని పెంచుగాకా!. వారు నిరుపేదలైనప్పటికి వారి కుమార్తెలను బి.ఏ వరకు చదువించిరి. మరియు వారి కుమారుడిని బి.ఎస్.సి, బి.ఎడ్, ఎం.ఏ వరకు చదువించిరి. ఇప్పుడు వారి కుమారుడు తాలిముల్ ఇస్లాం హై స్కూల్‌కు ప్రాధానోపాధ్యాయులు. అల్లాహ్ తాలా వీరి సంతానానికి, వారి సంతానపు, సంతానానికి కూడ ఖిలాఫత్‌తో పటిష్టమైన అనుబంధమును కల్పించుగాకా!. వీరు చేసిన త్యాగాలను వీరి సంతానం గుర్తుచేసుకుంటూ జమాఅత్‌తో విధేయతను కల్గి యుండునట్లు చేయుగాకా!. (ఆమీన్).

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 06 JUL 2017 Issue No. 27

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

## కెనడాలోని వాన్ పట్టణములో శాంతి సదస్సు నిర్వాహణ: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన భాగస్వామ్యం మరియు విజ్ఞానవంతమైన ప్రసంగము.

## వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మారిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్ల ఉపన్యాసములు.

( తరువాయి భాగం)

**వాన్ పట్టణపు మేయర్ గారి ఉపన్యాసం. (కొనసాగింపు)**

నేనిప్పుడు కొద్ది సమయంలోనే జమాఅత్ అహ్మదియ్య ప్రవేశ పెట్టిన పథకాలను గూర్చి మీ ముందు వివరించెదను. వారి పథకాలలో " **మీట్ దా ముస్లిం ఫ్యామిలి** " అనే పథకము ప్రజలలో ఉన్న విభేధాలను దూరం చేసి దేశంలో ఉన్న కెనడా ప్రజలందరిని ఏకం చేయుటకు ఎంతగానో దొహద పడుతుంది.

" **స్టాఫ్ దా క్రైసస్** " అను ఈ పథకము ద్వారా దేశమంతట ఉగ్రవాదమునకు వ్యతిరేకముగా పోరుడుచున్నది. అందుకు తగిన వీడియోలు మరియు ఉపన్యాసాలను సిద్ధము చేసి ప్రజలను పోరాడునట్లు చేస్తున్నది. ప్రత్యేకించి యువతలో ఇలాంటి ఆలోచనలు రేకెత్తకుండా అడ్డుకొంటుంది.

" **జీసస్ ఇన్ హిజాబ్** " అనే పథకము ద్వారా ఇస్లాంలో ముస్లిం మహిళల పట్ల అనుమానాలను అసమానతలను దూరం చేస్తూ అందుకు తగిన సమాదానములను ఇస్తుంది.

" " అనే పథకం ద్వారా ప్రజలకు ఉపవాసపు దీక్షల ప్రముఖ్యతలను గూర్చి వివరిస్తూ, పేద ప్రజల, అన్నార్థుల శ్రేయస్సు కోసం పాటు పడుచూ కెనడా ప్రజల అభివృద్ధికి కృషి చేస్తూ మౌలిక సదుపాయాలు కల్పించుతూ సహాయము నందిస్తున్నది. హుజూర్ మీరు ప్రేమను ఆచరణాత్మక రూపంలో చూపించినందుకు మేము మీ పట్ల ఎంతగానో ఋణపడి యున్నాము.

**మాజి పార్లమెంట్ సభ్యులు డిబొరా షోల్ట్ గారి ప్రసంగం:**

వారి తరువాత మాజి పార్లమెంట్ సభ్యులు డిబొరా షోల్ట్ గారు తమ ప్రసంగములో ఈ విధముగా తెల్పిరి: అస్సలాము అలైకుం, నేడు ఖలీఫతుల్ మసీహ్ గారు పాల్గొన్న ఈ కార్యక్రమములో పాల్గొనుటను నేను నా గౌరవ సూచనగా భావించుకొనుచున్నాను. జమాఅత్ అహ్మదియ్య నాయకులు ఆసీనులైన ఈ వేదికపై మన గౌరవ అతిథులు పాల్గొనడం కూడ ఎంతో ఆనందకరమైన విషయం. ఈ రోజు నేను కృతజ్ఞతలు తెలుపుటకు మీ ముందు నిలబడి యున్నాను. హుజూర్ గారు పార్లమెంట్ హిల్‌లో విచ్చేసిన సందర్భమున నేను వారిని సాధరముగా ఆహ్వానించుచున్నాను. హుజూర్ గారు తమ ప్రసంగములో అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు అనే అంశంపై ఎన్నో విషయాలు తెల్పిరి. అంతేగాకా వారు తమ ప్రసంగములో ధార్మిక స్వాతంత్రమును స్థిరపర్చుటను గూర్చి, కొన్ని దేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరీలను గూర్చి వారు ఎంతో విపులముగా చర్చించిరి. వారు ఎంతో సమయంను కేటాయించి ఇంతటి ప్రాముఖ్యమైన అంశాలపై ప్రసంగించి నందున నేను వారికి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అంతేగాకా నన్ను ఇంగ్లాండ్ జల్సాకు ఆహ్వానించిన మలిక్ లాల్ గారికి కూడ నేను హృదయ పూర్వకముగా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అచట మా దేశ అహ్మదీయులందరిని కలుసుకునే అవకాశం లభించడం కూడ నేను నా అదృష్టముగా భావించుచున్నాను. ప్రపంచములో అహ్మదీయులు ఏ విధముగా మానవసేవ చేయుచున్నారనే విషయము కూడ నాకు ఇక్కడే తెలిసినది. దీని ద్వారా నాకు ఒక అనుభవం ఏర్పడినది. అన్నింటిని మించి హుజూర్ గారి ప్రసంగమును ఆలకించే భాగ్యము కూడ లభించినది.

అహ్మదియ్య జమాఅత్ ఈ పట్టణములో మానవ సేవ కార్యక్రమాలను చేపట్టుచూ ఏ విధముగా తనకంటూ ఒక ప్రాధాన్యతను సంతరించుకున్నదో కొంత సమయమునకు ముందే మీరు ఆలకించారు. కావున అట్టి కార్యక్రమములో పాల్గొనుచున్న ప్రతి ఒక్కరికి నేను కృతజ్ఞతలు తెలుపుచున్నాను. వారు సిరియా వలసవాదులకు కెనడాలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన ఏర్పాట్లన్నియు ప్రభుత్వ సహాయ సహకారలతో చక్కబెట్టినారు. అంతేగాకా హాస్పటల్స్ నిర్మించడం కోసం చందాలను కూడ సేకరించారు. త్వరలో మా ప్రభుత్వం వారి కోరకు హాస్పటల్స్‌ను నిర్మించే కార్యక్రమమును కూడ ప్రారంభించును. అహ్మదియ్య జమాఅత్ ఇతర సంఘాలకు ఒక ఉదాహరణ. హుజూర్ కొన్ని రోజుల తరువాత పశ్చిమ కెనడా పర్యటనకు వెళ్ళెదరు. మా అభినందనలు ఎల్లప్పుడు మీ వెంట యుండును. ఇచట శాంతి సందేశము అందించినట్లు అచట కూడ అందించు అవకాశము కల్గును గాకా!, మీ సందేశం ప్రపంచమంతట వ్యాపించాలని మేము ఆశించుచున్నాము. కృతజ్ఞతలు.

**వాన్ పట్టణ కౌన్సిలర్ మిరేలన్ ఇఫేరిటి గారి ప్రసంగము:**

ఆ తరువాత వాన్ పట్టణ కౌన్సిలర్ మిరేలన్ ఇఫేరిటి గారు తన సంక్షిప్త ప్రసంగములో ఈ విధముగా తన అభిప్రాయాలను వెల్లడించిరి:

ఖలీఫతుల్ మసీహ్ గారితో ఇదే నా మొదటి భేటి. నేను ఎంతో ఆనందించుచున్నాను. ఈ కార్యక్రమములో పాల్గొనడంను నేను నా అదృష్టముగా భావిస్తున్నాను. నేను ఒక చిన్న బహుమానమును ఇవ్వదలిచాను, ఈ బహుమానమును మీరు యు.కే తీసుకవెళ్లుతారని కూడ నేను ఆశించుచున్నాను. ఇదొక పలకము. దీనిపై అహ్మదియ్య జమాఅత్ కెనడా యొక్క 50 సంవత్సరాల ఉత్సహ చిహ్నామును ముద్రించడం జరిగినది.పైగా అందులో ఒక ప్రత్యేక వెండి నాణేమును పొందుపర్చుడం జరిగినది.

ఈ విధముగా వారు ఆ బహుమానమును హుజూర్ గారికి అందించిరి. ఆ తరువాత గౌ॥ ఫర్హాన్ అహ్మద్ కోకర్ గారు సభా ముఖముగా తనను తాను పరిచయం చేసుకొనిరి. ఆ తరువాత హుజూర్ గారు 5:45 ని॥లకు తమ ప్రసంగంమును ఆంగ్లములో ప్రారంభించిరి. దాని ఉర్దు అనువాదము ఈ విధముగా గలదు.

( ఆధారం: బదర్ వార పత్రిక ఉర్దూ, జనవరి 19, 2017)

### ప్రకటణ

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో తెలుగు బదర్ సంచిక ఇకపై 8 పేజీలకు బదులుగా 12 పేజిలుగా ప్రచురించబడును. హెచ్చించిన పేజిలలో హుజూర్ గారి పర్యటణల వివరములు, ఇతర వ్యాసములు మరియు రిపోట్స్ ప్రచురించబడును. కావున పాఠకులు ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోగలరు.

**ఇట్లు :**
**సంపాదకులు,**
**బదర్ తెలుగు వార పత్రిక.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz